జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం | 04 | జూన్ | 2025 | పేజీలు: 22

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
2



# భూ భారతి రెవెన్యూ సదస్సులు షురూ



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

జూన్ 03 నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహణ

రైతుల నుండి విశేష స్పందన

టేక్మాల్ మండలం, షాబాద్ తాండ గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్

31 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 929 దరఖాస్తులు స్వీకరణ



**టేక్మాల్, జూన్03 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రెవెన్యూ సిబ్బంది అవసరమైన చోట క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని జిల్లా ..మిగతా 2లో

## శాంతియుతంగా, మత సామరస్యంతో బక్రీద్ పండుగను జరుపుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

సోషల్ మీడియాలో వచ్చే వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఇన్చార్జి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

గోవుల అక్రమ రవాణాపై చెక్ పోస్టు ఏర్పాటు

అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలి

సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో

బక్రీద్ పండుగ శాంతి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఇంచార్జి ఎస్పీ



**మెదక్ జూన్03(ప్రజాజ్యోతి):** బక్రీద్ పండుగను శాంతి యుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 7న బక్రీద్ పండుగ ..మిగతా 16లో



# ఇందిరమ్మ ఇండ్ల రెండో దశకు శ్రీకారం

“ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి వీ.పీ.గౌతమ్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలను ఆదేశించారు.మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాలో ఎంపిక చేసిన పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీఓలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి జిల్లాలో మొదటి దశలో చేపట్టిన పైలెట్ గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి,ఇందిరమ్మ ఇండ్ల రెండో దశలో ఎంపిక చేయనున్న లబ్ధిదారుల వివరాలపై రాష్ట్ర హౌసింగ్ ఎండి,వీ.పీ గౌతమ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,సమీక్ష నిర్వహించారు. ”

**గృహ నిర్మాణానికి ప్రభుత్వ సాయం**

ఇందిరమ్మ ఇండ్లుకు ఇసుక ఉచితం

లక్ష్యసాధన కోసం అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

హౌసింగ్ ఎం.డి వీ.పి. గౌతమ్

అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, జూన్03 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ..మిగతా 2లో

# బ్యాంకులు ఖాతాదారుల యొక్క రుణ లక్ష్యాలను సాధించాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి, జూన్3, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకర్లతో మహిళా సంఘాలకు ,వాణిజ్య వ్యాపార, రాజీవ్ యువ వికాసం, ముద్ర లోన్లు, మహిళా డ్రైవర్లకు, డ్రోన్ ఆపరేటర్లకు, ఇటుకల తయారీదారులకు, ట్రైలరింగ్ మగ్గం వర్క్, పనులు చేసే వారికి , ఇతర రుణా సహాయంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ బ్యాంకర్లు ఖాతాదారులకు రుణాల యొక్క లక్ష్యాలను సాధించాలని బ్యాంకారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మ కార్యక్రమం రాజీవ్ ..మిగతా 2లో





## బ్యాంకులు ఖాతాదారుల యొక్క రుణ లక్ష్యాలను సాధించాలి




**మొదటి పేజీ తరువాయి...**

యువ వికాసం పథకం కింద లబ్ది దారులకు 90% ప్రభుత్వం మే భరిస్తుందనీ, బ్యాంకర్స్ కు ఎటువంటి ఆర్థిక భారం లేదన్నారు.

బ్యాంకర్లు మహిళ సంఘాలకు ,వాణిజ్య వ్యాపార,రాజీవ్ యువ వికాసం, ముద్ర రుణాలు, మహిళా డ్రైవర్లకు, డ్రోన్ ఆపరేటర్లకు ,ఇటుకల తయారీదారులకు ,టైలరింగ్ చేసే వారికి ,మగ్గం పని వారికి ఇంకా ఇతర స్థాయిలో ఉన్నవారికి రుణాలు అందించాలని, రుణాలు అందించి బ్యాంకుల యొక్క రుణాల లక్ష్యాలను సాధించాలన్నారు. మహిళా సంఘాలకు డ్వాక్రా రుణాలతో పాటు పర్సనల్ రుణాలు కూడా మంజూరు చేయాలన్నారు.రుణాల సహాయం లో ఖాతాదారులను ఎలాంటి అసౌకర్యాలకు గురి చేయకుండా రుణ సదుపాయం కల్పించాలన్నారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి రుణ లక్ష్యాలు సాధించి జిల్లా ప్రజల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం నరసింహా రావు, పిడి డిఆర్డిఏ జ్యోతి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, ఎస్టి గిరిజన సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, మెప్మా పిడి గీత ,బ్యాంకర్లు ,అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 03(ప్రజా జ్యోతి):** రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం వికారాబాద్ మండల, మున్సిపల్ పరిధిలోని ఎర్రవల్లి , ఆలంపల్లి లలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు కావాల్సిన సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. సాదా బైనామా, పిఓపి, భూ విస్తీర్ణం లో మార్పులు, చేర్పులు, పాసు పుస్తకాల అందజేత తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాధించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల నమోదు రిజిస్టర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెండ్లిమడుగు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారు ఇండ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి చెల్లింపులపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల రెండో దశకు శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి...**

ఎండి వీ.పీ.గౌతమ్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలను ఆదేశించారు.మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాలో ఎంపిక చేసిన పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీఓలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి జిల్లాలో మొదటి దశలో చేపట్టిన పైలెట్ గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి,ఇందిరమ్మ ఇండ్ల రెండో దశలో ఎంపిక చేయనున్న లబ్ధిదారుల వివరాలపై రాష్ట్ర హౌసింగ్ ఎండి,వీ.పీ గౌతమ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,సమీక్ష నిర్వహించారు.జిల్లా లోని 20 మండలాలు,నాగర్ కర్నూల్,కొల్లాపూర్, కల్వకుర్తి,అచ్చంపేట మున్సిపాలిటీల వారిగా ఇండ్ల నిర్మాణాల పురోగతి పై ఆరా తీశారు, ఇందిరమ్మ ఇండ్లు వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా ఎలా పూర్తి చేయాలో సూచనలు చేశారు.

ఈ సందర్భంగా హౌసింగ్ ఎండి, వీ.పీ గౌతమ్, కలెక్టర్ బాదావత్ సంతోష్ లు మాట్లాడుతూ పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆశయమని ఇందిరమ్మ ఇండ్ల గ్రామ,కమిటీలు గుర్తించిన వారితో పాటుగా ఎవరైనా నిరుపేదలు ఉంటే పూర్తి వివరాలు తీసుకొని ఇండ్లు మంజూరు చెయాలని అన్నారు. గ్రామాలు,వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక అయిన గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ మేరకు అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా



పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. గ్రామాలు,మున్సిపాలిటీలలో అధికారులు నిత్యం క్షేత్ర స్థాయిలో పర్యటించి, ఇండ్ల నిర్మాణాలపై సూచనలు అందించాలని పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి,సర్వే వివరాలు ప్రతి రోజూ సాయంత్రం తమకు పంపించాలని వారు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం ప్రతి మండలంలో సిమెంటు,ఇటుక,మేస్త్రీలు రేట్లను పెంచకుండా ఉండేలా రేట్ల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని,గతంలో సరఫరా చేసిన ధరలకు మాత్రమే సిమెంటు ఇటుకలను సరఫరా చేయించాలని ఎక్కడైనా అధిక రేట్లకు సరఫరా చేస్తే కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు సరఫరా చేసే ఇసుకను తరలించేందుకు ప్రతి లబ్ధిదారుడికి నిర్మాణాల స్థాయిలకు అనుగుణంగా టోకెన్లు అందజేసి ఇసుకను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.యువ వికాసం ద్వారా సెంట్రింగ్,ఇటుకల తయారీ యూనిట్ల స్థాపనకు కృషి చేయాలని,తద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు యూనిట్లు నెలకొల్పే యువకులకు మంచి లాభదాయకంగా ఉంటుందని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా పనులు కొనసాగుతాయని,అధికారులు యువ వికాస లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఆవిధమైన యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలన్నారు.గ్రామాల్లో ఎక్కడ కూడా పూరి గుడిసెల్లో నివాసం ఉండకూడదనే సంకల్పంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చిట్టిందని అన్నారు.జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ల నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులకు మోడల్ హౌస్ నిర్మాణానికి

5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇంటిని చూయించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.ఎంపిక చేసిన గ్రామాల్లో రెండో దిశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను లబ్ధిదారులచే ఈనెల 9వ తేదీ లోపల ప్రారంభ పనులు చేపట్టాలని,నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇందిరమ్మ ఇండ్ల రెండో దశ మంజూరు పత్రాలను ఈ నెల 6వ తేదీ నాటికి లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎంపీడీవోలే బాధ్యత వహించాల్సి ఉంటుందని,అనర్హులను ఎంపిక చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి హౌసింగ్ ఎండి,వీ.పీ గౌతమ్,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు.రాష్ట్ర ప్రభుత్వ నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవాలని లక్ష్యంగా ముందుకు పోతుందని తెలిపారు.వివిధ దశలలో పురోగతిలో ఉన్న ఇండ్లకు లబ్ధిదారులే ఫోటో తీసి పంపిన యెడల వారి ఖాతాలలో దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని,మీ ఇంటికి ఎంత ఖర్చు అవుతుందో అంతే ఖర్చు పెట్టుకోవాలని,అదనంగా ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని హితవు పలికారు.ఇసుక ఫ్రీగా లభిస్తుందని రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే సరిపోతుందని అన్నారు..

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం,పిడి హౌసింగ్ సంగప్ప,పి.డి డిఆర్డిఏ చిన్న ఓబులేసు,డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈ లు పాల్గొన్నారు.




# భూ భారతి రెవెన్యూ సదస్సులు షురూ

**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం టేక్మాల్ మండలం, షాబాద్ తాండ గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై ఏప్రిల్ మాసంలో అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అనంతరం చిలిపిచేడ్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపనలు, సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర



ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఈ నెల 3వ తేదీ 20వ తేది వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 31రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని ఇందులో 929 దాఖస్తులు రావడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తదుపరి సమస్యల పరిష్కారానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు . ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సుకు వచ్చిన ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి తులసి రామ్ , రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లాలో భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రారంభం**

**భూ సమస్యల పరిష్కారానికే భూభారతి**

**ఈ నెల 20 వరకు రెవెన్యూ సదస్సుల ప్రణాళిక**

**భూ రికార్డుల లోపాలకు సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్, జూన్ 03ప్రజా జ్యోతి** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేటి నుంచి ఈ నెల 19వ తేదీ వరకు నిర్వహించనున్న భూభారతి కింద రెవెన్యూ సదస్సుల్లో భాగంగా నాగర్ కర్నూల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామాలో రెవెన్యూ సదస్సు చేపట్టగా, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో పాల్గొన్నారు.రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను



వివరిస్తూ,రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రస్తుతం జిల్లాలోని మిగతా 19 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో 20వ, తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను ఏర్పాటు చేసి,ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు,స్వభావం తప్పులు,నిషేధిత జాబితాలో ఉన్న సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్,పట్టా పాస్ బుక్కులు లేకపోవడం,ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు,హద్దుల నిర్ధారణ,పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు,భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేదీ లోపు భు-భారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని,నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటు

లో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు.రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని,దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన,విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్

**ప్రమాదవశాత్తు మరణించిన హరి సింగ్ కుటుంబ సభ్యులకు 5 లక్షల బీమా అందజేత**



**కూకట్ పల్లి, జూన్ 03 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణలో ప్రమాదవశాత్తు మరణించిన నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంకు చెందిన కేతావత్ హరి సింగ్ కుటుంబానికి జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, కావ్య మండపాక, ఆర్కే సాగర్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి 5 లక్షల చొప్పున బీమా చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకు ఆసరా ఉండాలన్న ఆలోచనతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకువచ్చిన ఈ బీమా సౌకర్యం ఎంతోమంది జనసేనకుల కుటుంబాలకు భరోసాను కల్పిస్తుంది అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యడమ రాజేష్, కొల్లా శంకర్, రవీందర్ చవాన్, ఇతర నియోజకవర్గ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలి



**మహబూబ్ నగర్ జూన్ 3 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన డిజైన్, సాంకేతికతకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. మంగళవారం రాజా పూర్ మండలం రంగా రెడ్డి గూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. కాగా రంగా రెడ్డి గూడ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 75 ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 13 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్లు,25 ఇండ్లు నిర్మాణంకు మార్కింగ్ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారు ఆంజనేయులు తో మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో బేస్ మెంట్ నిర్మించారు అని కలెక్టర్ అడిగారు.547 చదరపు అడుగులలో నిర్మించినట్లు లబ్దిదారుడు తెలిపారు. ఇల్లు కట్టడానికి ఎంత ఖర్చు అవుతుందని అని అడిగారు.10 లక్షలు అవుతుందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన డిజైన్ ప్రకారం యూనిట్ కాస్ట్ లో గృహ నిర్మాణ శాఖ అధికారులు సూచించిన విధంగా

ఇండ్లు నిర్మించుకోవాలని, ఎక్కువ ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇసుక సరఫరా గురించి తెలుసుకున్నారు. లబ్దిదారులకు కావలసిన ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరు చేసిన లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అవగాహన కలిగించాలని అన్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ తదితరులు వున్నారు.

# జీవనది కృష్ణమ్మ జిల్లాని తాకుతూ ప్రవహిస్తున్న జిల్లా ప్రజలకు తాగు నీటి కష్టాలు



**జూన్ 3 గద్వాల (ప్రజా జ్యోతి)** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్, గద్వాల మండల, గ్రామాలు గత ఐదు రోజులుగా మీషన్ భగీరథ నీరు రావట్లేదని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఐదు రోజుల నుంచి నీరు రావడం లేదని వాపోతున్నారు. నడుచుకుంటూ పోలం దగ్గర ఉన్న బోరు ద్వారా నీరు తెచ్చుకుంటామని వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు. మీషన్ భగిరథ నీరు రాకపోవడంతో ప్రతిసారి పోలాల బాట పడుతున్నామని ఈ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మీషన్ భగిరథ నీరు విడుదల చేయాలని కోరుతున్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రోడ్డుపై బైఠాయించిన రైతులు.



**ప్రజాజ్యోతి జూన్ 03.(గద్వాల డివిజన్)**రాజోలి మండల పరిడిలోని పెద్ద ధన్వాడ గ్రామ రైతులు మంగళవారం మరోసారి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.తమకు గతంలో ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ హామీ ఇవ్వడంతో ధర్నాలు విరమించామని ఇన్ని రోజుల నిశ్శబ్దంగా ఉన్న ఫ్యాక్టరీ యాజమాన్యం సోమవారం అర్ధరాత్రి తిరిగి భారీ వాహనాలతో వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూఅర్ధరాత్రితెల్లవారుజామున ప్రజలంతా గాఢ నిద్రలో ఉండగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కంటైనర్లుటిప్పర్లు హిటాచీలనుపెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకితీసుకొచ్చారన్నారు. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజలైన మేము క్యాన్సర్ కారకాలు విషాన్ని పెట్టే ఫ్యాక్టరీని నిర్మించవద్దని పలు రకాల నిరసన నిరహార దీక్షలు కొనసాగించాము. మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అలంపూర్ నియోజకవర్గ ఇంచార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలువిరమించామని యజమానులు తిరిగీ పనులు ప్రారంభిస్తేప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి శాంతియుత పద్ధతుల్లో పోరాడుతామని తెలిపారు. ఇప్పటికైనా, ప్రజాప్రతినిధులు అధికారులు జిల్లా యంత్రాంగంతో పాటు కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ వెంటనే స్పందించి ఈ కుట్రను భగ్నం చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేస్తాం



**యాలాల్ జూన్ 3 ప్రజా జ్యోతి** నెంబరు ప్లేట్లు లేని వాహనాలు సీజ్ చేస్తామని ఎస్ఐ గిరి సూచించారు. లక్ష్మీ నారాయణపూర్ చౌరస్తాలో ఇందులో భాగంగా వితౌట్ డాక్యుమెంట్,నెంబర్ ప్లేట్లు లేని బైకులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వాహనాలకు నెంబర్ ప్లేట్లు బిగించుకోవాలని అన్నారు.పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సిర్గాపూర్ 108 అంబులెన్స్ ఆకస్మతిక తనిఖీ....



సిర్గాపూర్ జూన్ 03(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని 108 అంబులెన్స్ ను జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షహీద్, ఈఎంఈ హుస్సేన్ మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసి అంబులెన్సులోని ఎమర్జెన్సీ మెడిసిన్లు, స్టాక్ ఎక్విప్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్ ను జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షహీద్ మాట్లాడుతూ...మండలంలోని ప్రతి ఒక్కరు 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఇందులో ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) గురప్ప, పైలట్ అశోక్ ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి



శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 03 శివ్వంపేట మండలం కొంతన్ పల్లి గ్రామానికి చెందిన కుల యాదయ్య మృతి చెందడం జరిగింది,బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి,బాధిత కుటుంబానికి నగదు 5000 రూపాయలు సి కె ఆర్ యూత్ సభ్యులు ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు,

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కరుణాకర్ కు ఘనంగా సన్మానం



సిర్గాపూర్ జూన్ 03:(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కరుణాకర్ నాగల్గిద్ద మండలానికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా సిర్గాపూర్ పోలీస్ బృందం ఘనంగా శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ కు కానిస్టేబుల్ కరుణాకర్ ఉత్తమమైన సేవలందించి అందరిని ఆకట్టుకున్నారని, బదిలీలు అనేవి సహజమని, ఎక్కడ విధులు నిర్వర్తించిన అధికారుల, ప్రజల గుండెల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేనింగ్ ఎస్సై మహేష్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఇనోక్, స్టేషన్ రైటర్ గణపతి, సీతారామ్, ఫారహాన్, ప్రశాంత్, విష్ణు, తయ్యబ, రాధిక, పోలీస్ బృందం ఘనంగా శాలువాతో సన్మానించి వీడ్కోలు తెలిపారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ జూన్ 3 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బాలానగర్ మండలం కేతిరెడ్డి పల్లి, రాజాపూర్ మండలం రంగా రెడ్డి గూడ గ్రామాలలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే మూసాపేట మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మండలాలు,రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను



నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు,

**విస్తీర్ణం హెచ్చు తగ్గులు,**

వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను సవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్దీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్దీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్దీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామసభలను భూ సమస్యలు ఉన్న రైతులు ప్రజలు వినియోగించుకోవాలి

### జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు

### రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు



మహబూబ్ నగర్ జూన్ 3 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం(జూన్ 3 ) నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం చేయనున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మూసాపేట మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యపరచి సమాచారం అందించడం జరిగిందన్నారు.

మంగళవారం ఆయన అడ్డాకల్ మండలం శాఖా పూర్, భూత్పూర్ మండలం అన్నా సాగర్ గ్రామాలలో జరుగుతున్న సదస్సులలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు. సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, ఈ కార్యక్రమం లో తహశీల్దార్ లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు అర్ అర్ కింద కేటాయించే స్థలాన్ని అన్ని వసతులతో వేగవంతంగా పూర్తిచేయాలి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ జూన్ 3 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు అర్ అర్ కింద కేటాయించే స్థలాన్ని అన్ని వసతులతో వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా, చిన్నగుట్ట తండా, శామ గడ్డ తండా, ఒంటి గుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులను, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్ ట్యాంక్, మిషన్ భగీరథ పైపులు వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ (ఎల్. ఎ.) మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డ్స్, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి డివిజన్ లో ప్రజల ఇబ్బందులను గుర్తించి

# వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలి

### కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, జూన్ 03 (ప్రజా జ్యోతి) :**ప్రజా అవసరాలను గుర్తించి కెపిహెచ్బి డివిజన్ లో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేపిహెచ్బి డివిజన్లోని ప్రభుత్వాసుపత్రి నిర్మించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం గత మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా 36 కోట్ల రూపాయల వ్యయంతో ఒక ఎకరా 17 గుంటల స్థలం లో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించేందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆనాటి మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన పని ఏంటంటే ఫౌండేషన్ రాయి బద్దలు కొట్టడం తప్ప కనీసం ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి నిర్మించాలన్న జ్ఞానం లేదని, అంతేకాకుండా 3వ ఫేస్ లో ఉన్నటువంటి రమ్య గ్రౌండ్ వద్ద సొంత నిధులతో తాను స్కూల్ నిర్మిస్తానన్నా ఒక్క అడుగు ముందుకు కదలనివ్వడం లేదని ఇప్పటికే కోటి రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ఆ స్థలం కూడా స్వాధీనం పరుచుకోకుండా తాత్సారం చేస్తున్నారని, కలెక్టర్ కు ఎన్నిసార్లు విన్నవించుకున్నా కూడా ముందుకు వెళ్లడం లేదని, అంటే ప్రజలకు ఉపయోగపడే పనులను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ పని అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని, అత్యధిక జనాభా ఉండే కెపిహెచ్బి డివిజన్లో ఆసుపత్రి లేక నిరుపేదలు చాలా అల్లాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆనాడు ప్రజలకు ఉపయోగపడే పనుల కోసం తహతహలాడే వారిని అందుకనే రమ్యా గ్రౌండు వద్ద స్కూల్ నిర్మించుకుని దానికి నందమూరి తారక రామారావు పేరు పెట్టేందుకు కూడా అప్పుడు కలెక్టర్ అనుమతి తీసుకున్నారని, ఈ వంద పడకల ఆసుపత్రి కూడా పూర్తయితే ప్రజలకు ఎంతో మేలు జరిగేదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఆసుపత్రి నిర్మించి తీరాలని, లేనియెడల తమ నిరసన ఉధృతం చేస్తామని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.

## వెబ్ సిరీస్ ముహూర్తం షాట్ ను కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జూన్ 03 (ప్రజా జ్యోతి) :**కృష్ణ ప్రసాద్ ప్రొడక్షన్ లో చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్న నూతన వెబ్ సిరీస్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ లో గల కనకదుర్గమ్మ టెంపుల్ లో తొలిరోజు షూటింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముహూర్తం షాట్ కు కెమెరా స్విచ్ ఆన్ చేసి, వెబ్ సిరీస్ షూటింగ్ ను ప్రారంభించి, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మిరెడ్డి, శివరాజ్ గౌడ్, మోజెస్, సత్యనారాయణ, ప్రసాద్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్, వెబ్ సిరీస్ యూనిట్ సభ్యులు హీరో పరమేష్, హీరోయిన్ వర్ణిక, కో డైరెక్టర్ మురళీకృష్ణ, దేవకి తదితరులు పాల్గొన్నారు.

## అతిచిన్న వయసులోనే కార్తికేయ మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహిచడం గర్వకారణం

### మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య



**బాలానగర్, జూన్ 03 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడకు చెందిన పడకంటి విశ్వనాథ్ కుమారుడు కార్తికేయ అతి చిన్న వయసులో ఎత్తైన పర్వతం మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అవరోదించి అంతే కాకుండా ఏడు ఖండాలలోని ఎత్తైన పర్వతాలను అవరోదించడం గర్వించదగ్గ విషయం అని బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య అన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి కార్తికేయను బ్రాహ్మణ సంఘం నేత నేత, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య, గాయత్రీ సంఘం అధ్యక్షులు నండూరి మోహన కృష్ణమా చార్య, కార్యదర్శి సర్వేశ్వర శర్మ తదితరులు మాట్లాడుతూ భారతదేశంలోనే అతి చిన్న వయసులోనే ఘనత సాధించడమే కాకుండా ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచిన చిరంజీవి కార్తికేయను వారి నివాసంలో ఆశీర్వదించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్తికేయ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కుక్కలు పీక్కుతిన్న గుర్తుతెలియని మృతదేహం లభ్యం

### బాలం రాయి చౌరస్తా వద్ద పోలీసులకు లభ్యమైన గుర్తుతెలియని మృత దేహం ..



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ జూన్. 3. (ప్రజా జ్యోతి )** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలం రాయి చౌరస్తా వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు %అఱ% శివ శంకర్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం . తాడ్ బంద్ నుండి సికింద్రాబాద్ వైపుకు వేలే రహదారిలో ని బాలం రాయి చౌరస్తా వద్ద వున్నా ఓ మెకానిక్ షాప్ కు సంబంధించిన పార్కింగ్ స్థలం లో ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కాగా మృతుడి చేతిని కుక్కలు పీక్కుతినాయని తెలిపారు దీంతో పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని మృత దేహాన్ని గాంధీ ఆసుపత్రి కి తరలించారు .ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## హెచ్ఏఎల్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




### తెలంగాణ రాష్ట్ర సాధనలో హెచ్ఐఎల్ కార్మికులు కీలక పాత్ర పోషించారు.

### తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**బాలానగర్, జూన్ 03 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలుక రాందాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కుద్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని కొనియాడారు. ముఖ్యంగా కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ నగరంలో ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నదని అన్నారు. హెచ్ఏఎల్ కార్మికులు నాడు ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించడమే కాకుండా ప్రతీ సంవత్సరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం చాలా గర్వంగా ఉందని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, హెచ్ఏఎల్ జనరల్ మేనేజర్ ప్రభల్ మంజూంధార్, చీఫ్ ఆఫ్ డిజైన్స్ నగేష్, హెచ్ఏడబ్ల్యుయూ అధ్యక్షుడు వెంకటాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వెల్ఫేర్ ఫండ్ మేనేజింగ్ కమిటీ సెక్రటరీ జయశ్రీ, సభ్యులు జోగారావు, రాకేష్, వెంకట రమణ, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, నాయకులు ముత్యపాక సుదర్శన్, లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 03** శివ్వంపేట మండలం కొంతన్ పల్లి గ్రామానికి చెందిన కుల యాదయ్య మృతి చెందడం జరిగింది,బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి,బాధిత కుటుంబానికి నగదు 5000 రూపాయలు సి కె ఆర్ యూత్ సభ్యులు ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు

## శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన

**తిరుపతి వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానం రద్దు**

**ఆలస్యం అంటూ బుఖాయించి, పూర్తిగా రద్దు చేసిన స్పైస్ జెట్ ఎయిర్ లైన్స్ అధికారులు**

**పట్టించుకోని స్పైస్ జెట్ ఎయిర్ లైన్స్ అధికారులు**





**రాజేంద్రనగర్, జూన్ 03 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ విమానాశ్రయం తిరుపతి వెళ్లాల్సిన ప్రయాణికులు ఆందోళన.

శంషాబాద్ విమానాశ్రయం నుండి తిరుపతి వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానం అరగంట డిలే ఉందంటూ కాలయాపన చేసి తీరా విమానాన్ని పూర్తిగా రద్దు చేసినట్లు స్పైజెట్ ఎయిర్లైన్స్ అధికారులు చెప్పడంతో తిరుపతి వెళ్లాల్సిన 35 మంది ప్రయాణికులు శంషాబాద్ విమానాశ్రయంలో ఆందోళన దిగారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విమానాన్ని ఎలా రద్దు చేస్తారంటూ ఎయిర్లైన్స్ అధికారులతో ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు. రేపు ఉదయం తిరుపతిలో దైవదర్శనం ఉందని విమాన టికెట్లు బుక్ చేసుకుంటే ఇలా అభిమానాన్ని రద్దు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రయాణికులు ఆందోళన చేసిన ఎయిర్ లైన్స్ అధికారులు పట్టించుకోకపోవడంతో విమానాశ్రయంలో ప్రయాణికులకు తిరుపతి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసే వరకు ఊరుకునేది లేదని ప్రయాణికులు హెచ్చరించారు. రోజు ఇలాగే విమానాలను రద్దు చేస్తూ ప్రయాణికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని స్పైజెట్ ఎయిర్లైన్స్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేయనున్న శాసనసభ్యులు డాక్టర్. సంజీవరెడ్డి



**కల్హే ర్. 3.జూన్. ట(ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణ ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్. పట్లోళ్ల సంజీవ రెడ్డి బుధవారం నాడు కల్హే ర్ మండలం లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి చేయనున్నారు. ఉదయం పోమానాయక్ తండా. 9.00గంటలకు కల్హే ర్. మండల కేంద్రంలో. 10.00 గంటలకు మార్డి. బీబీపేట్ లో 10.30. గంటలకు శాసనసభ్యులు డాక్టర్ సంజీవ్ రెడ్డి భూమి పూజ చేయనున్నారు. కల్హే ర్ మండలం లోని. కార్యకర్తలు. మాజీ సర్పంచ్ లు. ఎంపిటిసిలు. సొసైటీ చైర్మన్ లు. కాంగ్రెస్ పార్టీ అభిమానులు. ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలనీ. బూర్గుల పోచయ్య కల్హే ర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు

## లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్లి వచ్చిన కవిత నీతులు చెబుతుంటే దయ్యాలు

# వేదాలు వల్లించినట్లు ఉంది

**రేవంత్ అన్న ప్రజాప్రభుత్వంలో ఎంతటి వారైనా అవినీతి చేస్తే శిక్ష తప్పదు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, జూన్ 03 (ప్రజా జ్యోతి) :**100 కోట్ల లిక్కర్ స్కాం లో జైలుకు వెళ్లి వచ్చిన కవిత నీతులు చెబుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఒక ప్రకటలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇస్తే నీకెందుకు అంత ఉలుకు, విచారణకి రమ్మంటే ఎందుకంత ఇంత గుబులు, వెళితే ఎక్కడ దొరికిపోతామో అని టెన్షన్ పట్టుకుందా ? తెలంగాణ ప్రజలు పది సంవత్సరాలు మీ డ్రామాలు, రాచరిక పోకడలు భరించారు మీకు గుణపాఠం చెప్పారు ఇకనైనా కవిత మీ డ్రామాలు బంద్ చేయాలి అని మల్లి కొత్త డ్రామాలు తెరలేపొద్దని సత్యం శ్రీరంగం అన్నారు. కెసిఆర్ కు నోటీసులు ఇచ్చారని ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేస్తా అంటుంది, మీ హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ధర్నా చౌక్ ఎత్తేసారు కదా, దేనికి ధర్నా చేస్తావు కొత్తగా అమరవీరులు గుర్తుకొస్తున్నారు, ధర్నా చౌక్ గుర్తు కోస్తున్నాయి అని అన్నారు. అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మీ కుటుంబం, మీరు ధర్నా చౌక్ దగ్గర ధర్నా చేయాలంటే ఇప్పటి నుండి రోజు మార్చి రోజు చేయాల్సిందే ఇంకా నోటీసులు వస్తానే ఉంటాయి అంత అవినీతి చేసారన్నారు. అధికారం కోసంమే తెలంగాణ అమరవీరులను పావులుగా చేయొద్దు, కేసిఆర్ మేధస్సు రంగరించి ప్రజా ప్రయోజనాల కోసం కట్టిన ప్రాజెక్ట్ అయితే కట్టిన మూడేళ్లకే ఎందుకు కుంగింది చెప్పాలి, మిషన్ కాకతీయ, ధరణిలో, మిషన్ భగీరథ, ప్రాజెక్ట్ కట్టడాల్లో, లిక్కర్ స్కాం ఎన్ని కోట్లు దోచుకున్నారో చెప్పాలి, అంతే కానీ కొత్తగా ధర్నా డ్రామాలు చేయొద్దని అన్నారు. మీ అవినీతి విషయం ప్రజలందరికి తెలుసు. మీకు అమరవీరుల ఉసురు మీకు తగిలిం



దన్నారు. ఈ నెల జూన్ 5 తేదీన ఈ తెలంగాణ రాష్టంలో ప్రజాస్వామ్య చరిత్రలో తెలంగాణ రాష్టం ఆవిర్భావం తరువాత ఒకప్పటి ప్రతిపక్ష నాయకుడు, మన ప్రియతమా నేత ఈనాటి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు చెప్పింది జరుగుతుంది. ఎంతటి అవనీతిపరుడైన సరే ఎక్కడ దాక్కున్నా సరే పిలిపించి న్యాయస్థానం ముందు నిలబెడుతన్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయినాసరే కమిషన్ ముందు, అమెరికా నుండి వస్తూ సిట్ ముందు ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రభాకర్ రావు హాజరుకాబోతున్నారు అని, కెసిఆర్ 5 తేదీన కాదు 11 తేదీన వస్తానని చెప్పారని అన్నారు. మీ నిజాయితీని నిరూపించుకోవడానికి మీకు ఒక మంచి అవకాశం వచ్చిందని అన్నారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు స్కాములో పాలు పంచుకున్న ఈటెల రాజేందర్, హరీష్ రావు మీ నిజాయితీ నిరూపించుకొనే అవకాశం దొరికిందన్నారు. అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా ప్రభాకర్ రావు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అన్నారు. ఈ రోజు అదే జరుగుతుంది అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏదో ఒక దగ్గర ముగింపు పలకాలి కొత్తగా రాష్టం ఏర్పడితే ఇన్నిలక్షల కోట్ల అవినీతి జరిగి, ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, బ్లాక్ మెయిల్ చేసి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకోని రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య ఈ తెలంగాణ రాష్టంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. ఈ రోజు ముఖ్యంమత్రిగా ప్రభుత్వాధినేతగా వారిని చట్టం ముందు ఎవరైనా సమానులే చట్టం తనపని తాను చేసుకుపోతుంది అని మాజీ ముఖ్యమంత్రి అయిన, ఎంతటి ఆఫీసరులైన ఒక్కటే. ఈ ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతుంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో శుభా పరిణామం అని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో కలహాలు ముక్కలైన కారు పార్టీ కేటీఆర్, కవిత మధ్య కొట్లాట, తీర్చలేక తలపట్టుకున్న కేసీఆర్, భారత సమితి అందుకే ఫాంహౌస్కే పరిమితమైన దొర. ఇంటినే సక్కదిద్దనోడు రాష్ట్రాన్ని మళ్ళీ ఏలుతాడంట ! ఇప్పుడు వెనకడుగు వేస్తే ఇలాంటి అవకాశం రాకపోవచ్చని కవిత ఆలోచన గా కనిపిస్తుంది అని అన్నారు. వత్తిడులకు లొంగిపోతే భవిషత్ లో పార్టీ లో తనకు స్థానం ఉండదని కవిత భయం. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుందని, తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని అన్నారని, కవిత ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదని, స్వార్థ రాజకీయాల కోసమే బిసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు. కవిత చేయని దందా, స్కాం లేదని విమర్శించారు. బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని, కేసుల నుండి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరం ఉందన్నారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తేలతాడులు తెగుతున్నాయని అన్నారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీ కదా అని ప్రశ్నించారు. కవిత ఏ వ్యాపారం చేసిందని కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు. అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవడానికే కవిత జాగృతిని బలోపేతం చేస్తోందని, సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్, కవిత మీ బ్రతుకులు ఎలా ఉండేయి అని అన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

**ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్**



**చేవెళ్ల, జూన్ 03(ప్రజా జ్యోతి):** ప్రవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ అన్నారు. మంగళవారం మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్య సంవత్సరానికి ముందే పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు,పెన్నులను అమ్ముతూ విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తున్నారు. యదేచ్చగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు, అధిక ఫీజులు, అడ్మిషన్ పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలను గుర్తింపును రద్దు చేయకుండా విద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఎంఈఓ, డిఇఓ లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా , పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం అనేక ప్రైవేటు పాఠశాలలో పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్నాయి అన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ విద్యధికారుల తీరు మారటం లేదని అన్నారు. ఎన్ని సమస్యలను విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సరైన సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని , ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించి, ఈ సంవత్సరమైనా ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులందరికీ పుస్తకాలు, పాఠశాల దుస్తులు సకాలంలో అందించాలని కోరారు.

# అవగాహన లేకుండా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడడం సరికాదు

## వెంటనే మాటలు వెనక్కి తీసుకోవాలి

## పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్



హుస్నాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి):రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధి పనులపై అవగాహన లేకుండా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడడం సరికాదని పట్టణ కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గానికి పొన్నం ప్రభాకర్ రావడం ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాలకు కొండంత ధైర్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో కీలకమైన బిసి, రవాణా శాఖ మంత్రిగా హుస్నాబాద్ ప్రాంత 70 ఏళ్ల మంత్రి కలను నెరవేర్చి మహిళలకు ఉచిత బస్సు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల లాంటి చారిత్రక నిర్ణయాల్లో భాగస్వామ్యం వహించి హుస్నాబాద్ పేరు దేశవ్యాప్తంగా వినబడేలా చేసి ఆత్మ గౌరవాన్ని పెంచారన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి 437 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి కెనాల్ కాల్వల నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా చేస్తున్నారని పేర్కొన్నారు.

రవాణా మెరుగుపరచడానికి ప్రతి గ్రామానికి లింక్ రోడ్డు ఉండేలా రహదారులను నిర్మిస్తున్నారని తెలిపారు. మిషన్ భగీరథ నాసిరకం పనుల వల్ల పైపులైన్లు దెబ్బతిని నీటి సమస్యలు తలెత్తితే వెంటనే సమస్యలు పరిష్కరించి గ్రామాల్లో నీళ్లు అందించారన్నారు. హుస్నాబాద్ పట్టణ సుందరీకరణ పనులకు పర్యాటక రంగం అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి పనులు ప్రారంభించారని ముఖ్యంగా ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, చౌరస్తాల సుందరీకరణ పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయన్నారు. కొత్త చెరువు సుందరీకరణకు ప్రణాళిక కూడా రూపొందించారని తెలిపారు.

70 ఏళ్ల చరిత్రలో హుస్నాబాద్ ప్రాంతం సంవత్సర కాలంలో చెందిన అభివృద్ధి ఎప్పుడు చెందలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టడానికి పొన్నం ప్రభాకర్ అన్న కృషి మరువలేనిది అన్నారు.

హుస్నాబాద్ ప్రాంతంలో ప్రజా సమస్యలు గతంలో ఎమ్మెల్యే తో మాట్లాడకుండా అడ్డుగోడల కొంతమంది ఉండేవారని అప్పుడు ఎమ్మెల్యే ని కలవలేని పరిస్థితి ఉండేదని ఇప్పుడు ప్రజలకు ఎప్పుడు అవసరం ఉన్న సమస్య ఉన్న మంత్రిగా ఎంత బిజీగా ఉన్నా ఫోన్లో మాట్లాడడం నేరుగా కలిసి మాట్లాడటం గౌరవంగా స్వేచ్ఛగా వారిని ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని కూర్చోబెట్టి వారి పనులు చేస్తున్నారని వెల్లడించారు.

నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్న తగ్గకుండా సంవత్సర నర కాలంలో వందల కోట్ల రూపాయలు తీసుకువచ్చారని తెలిపారు.

హుస్నాబాద్ ప్రాంతానికి ఇంజనీరింగ్ కాలేజ్ 150 పడకల ఆసుపత్రి, ఉపాధి కల్పనకు పరిశ్రమలు ఇలా ప్రతి విషయంలో ముందుంటూ ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న బలహీనవర్గాల నాయకుడు ప్రభాకర్ ను విమర్శించిన వారి గురించి మాట్లాడిన మీ మనస్సాక్షికి విరుద్ధంగా మీరు ప్రవర్తించినట్లే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి , వైస్ చైర్మన్ బంక చందు , చిత్తారి రవీందర్, కోమటి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ , శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం డైరెక్టర్లు పెరమండ్ల నర్సాగౌడ్ , పూదరి శ్రీనివాస్ గౌడ్ , పచ్చిమట్ల రాధ , గడిపే రమాదేవి, కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణస్వామి , బొంగోని శ్రీనివాస్ గౌడ్ , వెన్నె రాజు, సంజీవ రెడ్డి , కమలమ్మ, భువనగిరి రజిత , నగేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి భజన సమాజం నూతన అధ్యక్షునిగా యామప్రశాంత్





యామప్రశాంత్ ను అభినందిస్తున్న సంఘం సభ్యులు ..

సికింద్రాబాద్, జూన్ 3 ( ప్రజాజ్యోతి ): శ్రీకన్యకాపరమేశ్వరి భజన సమాజం నూతన అధ్యక్షునిగా యామప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ ఆవుల మందలో గల శ్రీకన్యకా పరమేశ్వరి భజన సమాజం కార్యవర్గ సమావేశం సమాజం చైర్మన్ చందా వాలేందర్ ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా యామ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ఇరుకుల్ల సత్యం. కోశాధికారిగా మొగడంపల్లి ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా గంప వినోభా, కార్యవర్గ సభ్యులుగా మాలే శ్యాంసుందర్, తౌడుపునూరి దిలీప్, మొలుగు లక్ష్మణ్, కానగొట్టు గురువయ్య, గంగవరపు కిరణ్, లింగ వీరేష్, కటకం శ్రీనివాస్, కమటాల నీలకాంత్, మోటుకూరి కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అనంతరం అమ్మవారి ముందు ప్రమాణ స్వీకారం చేసి భజన సమాజం, దేవాలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

## మొదటి రోజు రైతుల నుంచి 41 దరఖాస్తుల స్వీకరణ



యాచారం, జూన్ 03 (ప్రజాజ్యోతి): గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహసిల్దార్ అయ్యప్ప అన్నారు. మంగళవారం చౌదర్పల్లి, మంతన్ గౌడ్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాట్లాడారు. మొదటి రోజు నిర్వహించిన సదస్సులో భూ సమస్యల నిమిత్తమై చౌదరిపల్లిలో 14, మంతన్ గౌడ్ లో 27 మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ నెల 3 నుంచి 18 వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయని అన్నారు. రైతులు భూ సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎక్కడైనా రికార్డుల్లో తప్పు వివరాలు నమోదు అయితే వాటిని సరి చేసుకోవాలని సూచించారు. సదస్సులో పలువురు రైతుల ద్వారా భూముల రీ సర్వే, మ్యుటేషన్, పాస్ పుస్తకాల సమస్యలు ఇతర అంశాలు రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. రైతులు నేరుగా ఇచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే భూభారతి లక్ష్యం

## రాయపోల్ మండలంలో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు

## రాయపోల్ తహసిల్దార్ కృష్ణమోహన్





రాయపోల్ జూన్ 3 ప్రజా జ్యోతి రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని తహసిల్దార్ కృష్ణమోహన్ అన్నారు.మంగళవారం రాయపోల్ మండలం ఎల్కల్, చిన్నమాసాన్ పల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 3 నుంచి జూన్ 16 వ తేదీ వరకు రాయపోల్ మండలంలోని అన్ని గ్రామాలలో భూభారతి చట్టం గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో భూభారతి దరఖాస్తు ఫారాలను గ్రామ సభలో అందుబాటులో ఉంటాయని, రైతులు మీ యొక్క భూ సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రాలను తీసుకొని గ్రామ సభలో దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు.భూభారతి చట్టం ద్వారా పాస్ పుస్తకంలో పేరు, ఇంటి పేరు, సర్వే నెంబరు, విస్తీర్ణం తప్పుగా నమోదు అయినట్లయితే వాటిని సవరణ చేసుకోవచ్చున్నారు. పెండింగ్ విరాసత్తులు, పెండింగ్ మోటేషన్స్ ఏమైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే వాటిని విచారణ చేసి అర్హులా కాదా అని పరిశీలించి సమస్యకు పరిష్కారం చేయబడతాయన్నారు.భూ కబ్జా కలిగి ఉండి భూమికి సంబంధించిన హక్కు పత్రాలు కలిగి ఉండి పాస్ పుస్తకం లేనివారు, పాస్ పుస్తకం కొరకు భూభారతి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.రెవెన్యూ సదస్సు జరిగే గ్రామాలలో ముందు రోజు సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు.గ్రామంలో అందుబాటులో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు వేదిక కమ్యూనిటీ హాలులో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. భూభారతి చట్టం భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్జిదారు దరఖాస్తుకు మీ భూ సమస్యకు సంబంధించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా జత చేయాలన్నారు.రైతుల యొక్క సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా విచారణ చేసి ధ్రువ పత్రాలను, రికార్డులను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు.ధరణి పాస్ పుస్తకంలో తప్పులు ఉంటే సవరణకు అవకాశం ఉందన్నారు.రైతులు మీ యొక్క భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజమల్లు, రెవిన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పటేల్ గెజిట్ కోసం బీసీ చైర్మన్ కు వినతి

**స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్**



**కూకట్ పల్లి, జూన్ 03 (ప్రజా జ్యోతి) :**రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరు కాపులకు పేరుకుచివర పటేల్ గెజిట్ కోసం మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆదేశాల మేరకు స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు మంగళవారం ఆయన కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్య గల మున్నూరు కాపులకు పేరుకు చివరన ఒక గుర్తింపు ఉండాలని పటేల్ గెజిట్ మంజూరుతో మున్నూరుకాపుల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు లభించడంతో పాటు, రక్షణకు న్యాయమూర్తుల ముందు, ప్రభుత్వ వ్యవస్థల ముందు బలమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. ఇది మాకు చారిత్రాత్మకమైన విజయంగా నిలుస్తుందని తెలిపారు. పటేల్ గెజిట్‌ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ బీసీ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో బీసీ చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా పటేల్ గెజిట్, అన్ని జిల్లాల్లో బాలబాలికల హాస్టల్ అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్యచరణ రూపొందించి గేజిట్ జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇప్ప రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుల్ల రాజు, పగడాల వెంకటేష్, పటేల్ యూత్ ఫోర్స్ కో ఆర్డినేటర్ లు జిల్ల అక్షయ్, తూము భరత్, ఉప్పు సిద్ధార్థ్, మద్దికుంట వరదేశ్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న కానిస్టేబుల్ కు సన్మానించిన యువకులు




**సిర్గాపూర్ జూన్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించి నాగల్గిద్ద పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కరుణాకర్ కు యువకులు ఘనంగా సన్మానించి, అయన ప్రజల పట్ల ఉత్తమమైన సేవలధించి ప్రజల మనులను నోచుకుని ప్రజలతో కలసి మెలసి ఆప్యాయంగా పాల్కరించే వ్యక్తి బదిలీపై వెళు_ త్నందుకు యువకులు శాలువాతో వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విట్టలేశ్వార గ్యాస్ ఏజెన్సీ బాబు, రాజా గౌడ్, లొంక తండా తాజా మాజీ ఉపసర్పంచ్ రాజు, సాయి, రమేష్, యునుస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నాం.**

**ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.**

**ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**







**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 3:** ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం తిరుమలగిరి. మునిమోక్షం గ్రామాల్లో మంగళవారం నాడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎవరికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని వారి హయాంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటి హామీ అమలు నెరవేరుస్తున్నామని. ప్రతి సంవత్సరం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్.500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని ఒక్కోటిగా అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ. నాయకులు ఎన్ పి వెంకటేష్ మారేపల్లి సురేందర్ రెడ్డి.బుద్దారం సుధాకర్ రెడ్డి. హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్. చెన్నయ్య.నవనీత.షబ్బీర్. హుస్సేన్ .యాదిరెడ్డి. రఘు దాసరి. శారద. రఘుపతి రెడ్డి. లింగం నాయక్. కేశవులు. తహశీల్దార్ కిష్ట్యానాయక్ ఎంపిడిఓ యశోద. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాజిపేటలోనే కొనసాగుతాం..!

**జిల్లా కలెక్టర్ ను కోరిన గౌరిట గ్రామస్థులు**





**నాగర్ కర్నూల్ జూన్ 3 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** తమ గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలంలోనే కొనసాగించాలని కోరుతూ తిమ్మాజిపేట మండల గౌరిట గ్రామస్తులు మంగళవారం రోజు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన మండలాల ఏర్పాటు ప్రతిపాదనలో భాగంగా ఇటీవల గోరిట గ్రామాన్ని మంగనూరు మండలంలో చేర్చే ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం వద్ద చేరుకుని, మా గ్రామం చుట్టుపక్కల అన్ని సదుపాయాలు తిమ్మాజీపేట మండలంలోనే ఉన్నాయనీ విద్య, వైద్య, రవాణా, ప్రభుత్వ సేవలు అన్నీ తిమ్మాజీపేట నుంచే పొందుతున్నామని వారు పేర్కొన్నారు. మంగనూరు మండలానికి మారితే ప్రజలకు అనేక ఇబ్బందులు

తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తుల తరఫున పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ గత కొంతకాలంగా తిమ్మాజీపేట మండలానికి మాకు ముద్రపడిపోయిందనీ పరిపాలనా, ప్రజాసేవల పరంగా మంగనూరు మండలంలో కలిపితే మాకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని, గౌరిట గ్రామాన్ని తిమ్మాజీపేట మండలంలోనే కొనసాగించాలని కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ వినతి పత్రాన్ని స్వీకరించి, తగిన విచారణ అనంతరం నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముసలి దామోదర్ రెడ్డి, తిరుపతయ్య, పలు పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అభ్యుదయ రైతులకు మూల విత్తనం కిట్ల పంపిణీ

**ఏఓ వసంతరావు**






**జగదేవపూర్: జూన్ 03(ప్రజాజ్యోతి)** వాన కాలానికి మండలంలో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన మూల విత్తనాల కిట్లను జగదేవపూర్ రైతు వేదిక నందు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో 18 రెవిన్యూ గ్రామాలకు 36 మంది రైతులకు వరి 44 (సిద్ధి) రకం 10 ల కిట్లు, 18 మంది రైతులకు పెసర 385 రకం 3 ల కిట్లను అందజేసినట్లు తెలిపారు. ఈ మూల విత్తనాలను ఒక్కో రెవెన్యూ గ్రామంలో ఎంపిక చేసిన ముగ్గురు రైతులకు ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో పంపిణీ చేశామన్నారు. ఈ కిట్లను తీసుకున్న రైతులు 1/2 ఎకరంలో వరి మరియు పెసర మూల విత్తనాలను పండించి వచ్చే సీజన్ కు విత్తనం లాగా ఇతర రైతులకు అమ్మినట్లయితే ఎక్కువమంది రైతులకు ఈ నాణ్యమైన విత్తనాలను అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్, సమత, భాను ప్రకాష్, కృష్ణమూర్తి, కిరణ్ మరియు మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు అప్పన్న హస్తం

**సహాయ నిధి చెక్కులను అందజేసిన.**

**జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...**





**జూన్ 3 గద్వాల (ప్రజా జ్యోతి)** ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ. సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మఅన్నారు.గద్వాల నియోజకవర్గ పరిధిలోని గట్టు, మల్దకల్ మండలాల లోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సరితమ్మ చెక్కులను పంపిణీ చేశారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో మల్దకల్ మండలం అమరవాయి గ్రామానికి చెందిన పద్మమ్మ 56,000, మద్దెలబండ డోలు ఆంజనేయులు 32,000,గట్టు మండలం అరగిద్ద తలారి నర్సింహులు 44,000, బస్వాపూరం సంగీత 30,500,అంతంపల్లి తోలు జ్యోతి 10,500,లింగాపురం సుకుమార్ 22,000,ముచ్చోనిపల్లి పవిత్ర 20,000,వీరేష్ 12,000,మిట్టదొడ్డి సంకటి తిమ్మక్క 14,000,మొత్తం 2,41,000, రూపాయల చెక్కులను నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అందజేశారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు,సీనియర్ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డిటిడిసి నర్సింహులు,మాచర్ల వెంకటస్వామి గౌడ్,అరగిద్ద బాలకృష్ణ నాయుడు,ధోని ఆంజనేయులు,సీసాలు వెంకట్ రెడ్డి,పాతపాలెం ఆనంద్ గౌడ్, అమరవాయి జాన్,అంతంపల్లి ఆంజనేయులు,ఉస్సేన్,నర్సింహులు,విశ్వనాథ గౌడ్, చంద్ర,లక్ష్మణ్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

# అనురాధ టింబర్ ఇంటర్ నేషనల్ కు మరో అరుదైన అవకాశం

**ప్రధాని మోడీ మెచ్చిన తెలంగాణ శిల్పకళాకారులు..**

**.అయోధ్య రామ మందిరాము మొదటి అంతస్తుకు బోయినపల్లి తలుపులు**

**బోయినపల్లి అనురాధ టింబర్ ఇంటర్ నేషనల్ వారు రామ మందిరం లోని మొదటి అంతస్థు తోపాటు మరో ఆరు గుడులకు తయారు చేసిన తలుపులు ..**







**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .3. (ప్రజా జ్యోతి)..** శ్రీరామ జన్మభూమి మందిర ప్రాంగణంలో నిర్మించబడిన పలు ఆలయాలకోసం బోయినపల్లి అనురాధా టింబర్స్ ఇంటర్నేషనల్ కళాకారులచే ఎంతో నైపుణ్యంగా చెక్కబడిన చెక్క తలుపులను ప్రతిష్టాత్మక ఏర్పాటు చేయనున్నారు.ఈ పవిత్ర వేడుకలు జూన్ 3నుండి 5వరకు 3రోజుల పాటు వైభవోపేతంగా జరుగుతున్నాయి .చివరి రోజు ప్రాణ ప్రతిష్ఠ ప్రధాన ఆధ్యాత్మిక ఘట్టం ప్రారంభం కానుంది.ఇంతటి బృహత్కర కార్యక్రమానికి సికింద్రాబాద్ బోయినపల్లి లోని అనురాధ టింబర్ ఇంటర్ నేషనల్ శిల్పకారులు పాల్గొనడంతో ప్రపంచ,దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంతో పాటు బోయినపల్లి ప్రాంతం మరోసారి ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓ జనసభలలో తెలంగాణ శిల్పకళాకారుల శిల్ప కళాకృతులను ప్రత్యేకంగా ప్రశంసించడంతో దేశంలోని పలు ఆలయాల నిర్వాహకుల దృష్టి బోయినపల్లిలోని అనురాధ టింబర్ ఇంటర్ నేషనల్ కళాకారులపై పడింది.కాగా జూన్ 5న గంగా దశమి పర్వదినాన శ్రీరామ మందిరంలో రాం దర్శన్‌తో పాటు కొత్తగా నిర్మించబడిన14ఆలయాలల్లో ప్రాణ ప్రతిష్ఠ వేడుకలు జరగనున్నాయి. అంతేకాకుండా గతం లోను రామమందిర ఆలయ నిర్మాణం లో భాగంగా ఆలయ ప్రధాన ద్వారాల తోపాటు ఇతర తలుపులు కూడా అనురాధ టింబర్ ఇంటర్ నేషనల్ బోయినపల్లి కళాకారులే తాయారు చేయడం విశేషం

**ప్రాణ ప్రతిష్ఠకు సిద్ధంగా ఉన్న ఆలయాలు....**

రామ్ దర్శన్(మొదటి అంతస్తు)లో శ్రీరాముడు,సీతాదేవి,లక్ష్మణుడు,భరతుడు,శత్రుఘ్నుడు, హనుమంతుడి విగ్రహాలు ప్రతిష్ఠించబడతాయి.ఆరు దేవాలయాలలో ఈశాన్య మూలన శివుడు,అగ్నికోణం వినాయకుడు,దక్షిణ వైపు హనుమంతుడు,నైరుతి మూలన సూర్యదేవుడు,వాయవ్య మూలన భగవతీ దేవి,ఉత్తర వైపు అన్నపూర్ణ,సప్త మండపం ప్రాంతంలోని 7ఆలయాలు వశిష్ఠ మహర్షి,వాల్మీకి మహర్షి,అగస్త్య మహర్షి,విశ్వామిత్ర మహర్షి,అహల్య,శబరి,నిషాదరాజు ఆలయాలలో పవిత్ర జరగనుంది.ఇంతటి పవిత్రమైన ఆలయాలకు భారతీయ ఆధ్యాత్మిక వారసత్వాన్ని శిల్ప కళ ద్వారా నిలుపుకోవడంలో వారి కట్టుబాటును కొనసాగిస్తు,మిగిలిన తలుపుల పనులు కళాకారుల బృందం అంకితభావంతో,అద్భుత నైపుణ్యంతో రాత్రి పగలు తేడా లేకుండా పూర్తి చేసినట్లు అనురాధ టింబర్ ఇంటర్ నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ చదలవాడ శరత్ బాబు తెలిపారు.ఇంతటి పవిత్ర వృత్తిని అవకాశాన్ని ఆ దేవుడే కల్పించాడని ఆయన ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

# బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కరుణాకర్ కు ఘనంగా సన్మానం



**సిర్గాపూర్ జూన్ 03:(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కరుణాకర్ నాగల్గిద్ద మండలానికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా సిర్గాపూర్ పోలీస్ బృందం ఘనంగా శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ కు కానిస్టేబుల్ కరుణాకర్ ఉత్తమమైన సేవలంధించి అందరిని ఆకుట్టుకున్నారని, బదిలీలు అనేవి సహజమాని, ఎక్కడ విధులు నిర్వర్తించిన అధికారుల, ప్రజల గుండెల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేనింగ్ ఎస్సై మహేష్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఇనోక్, స్టేషన్ రైటర్ గణపతి, సీతారామ్, లక్ష్మీకాంత్, ఫారహాన్, ప్రశాంత్, విష్ణు, తయ్యభ, రాధిక, పోలీస్ బృందం ఘనంగా శాలువాతో సన్మానించి వీడ్కోలు తెలిపారు.

# బక్రీదు పండగ కోసం మూగజీవులను తరలింపు

**70 ఆవులను,ఎద్దులను తీసుకెళ్తున్న భారీ కంటైనర్ ను పట్టుకున్న పోలీసులు**

**మూగజీవాలను రక్షించాలన్న గద్వాల జిల్లా ఎస్పీ**




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 03:** బక్రీద్ పండుగ సందర్భంగా మూగజీవాలను విజయవాడ నుండి హైదరాబాదుకు 70 ఆవులను,ఎద్దులను తరలిస్తుండగా అల్లంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం 44వ జాతీయ రహదారి పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర గద్వాల జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు టోల్ ప్లాజా దగ్గర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పోలీస్ సిబ్బంది రహదారిపై చెకింగ్ చేస్తుండగా విజయవాడ నుండి హైదరాబాదుకు భారీ కంటైనర్ లో ఆవులను, ఎద్దులను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది.

## భూ సమస్యల పరిష్కరమే భూ భారతి లక్ష్యం



**తొగుట జూన్ 03 (ప్రజా జ్యోతి ):** పరిష్కారమే భూభారతి లక్ష్యమని తహశీల్దారు శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి సదస్సులను ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. భూ సమస్యలు ఉంటే రైతులు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ ఎన్నిక



**తొగుట జూన్ 03 (ప్రజా జ్యోతి):** వెంకట్రావుపేట గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ కమిటీని గ్రామస్తుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది..కమిటీ చైర్మెన్ గా రాయారావు రఘుపతి రావు ,వైస్ చైర్మన్ తడ్కమడ్ల రాజయ్య, కార్యదర్శులుగా కంకణాల నర్సింలు, జీడిపల్లి రాంరెడ్డి,సహాయ కార్యదర్శి గా బండకాడి సత్యనారాయణ గౌడ్, ప్రచార కార్యదర్శి గా బండారు రమేష్ గౌడ్, కోశాధికారి గా డబ్బికారి పెంటోజి ,కార్యవర్గ సభ్యులుగా పలువురిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు..

## అమ్మవారి దర్శనంకు బారులు తీరిన భక్తులు



**హుస్నాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంకు జాతర నేపథ్యంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవారికి వోడి బియ్యం పోయడం, బోనాలు సమర్పించడం, పట్నాలు వేయడం ద్వారా మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించి భక్తులు దేవస్థానం ఆవరణలో ఏర్పాటుచేసిన చలువ పందిర్ల కింద భోజనాలు చేసి అమ్మవారి అనుగ్రహం పొందారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రస్టు బోర్డు సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్, మున్సిపల్, దేవాదాయ శాఖ, డిప్యూటేషన్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ తగు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో కిషన్ రావు వెల్లడించారు.

# నకిలీ డిగ్రీ స్టడీ సర్టిఫికెట్స్ గుట్టురట్టు చేసిన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసులు

**ముఠాలోని ఇద్దరు అరెస్టు, మరొకరు పరార్**

**నిందితుల నుండి 10 లక్షల నగదు, నకిలీ స్టాంపులు,3 లాప్ టాప్ లు,3 సెల్ ఫోన్లు**

**121 మధురై కామరాజ్ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ సంబంధించిన నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం**







**రాజేంద్రనగర్, జూన్ 03 (ప్రజా జ్యోతి)** విదేశాల్లో చదువుకోవాలని కోరిక ఉండి సర్టిఫికెట్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను టార్గెట్ గా నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి విక్రయిస్తున్న ముఠాలోని ఇద్దరు నిందితులను శంషాబాద్ విమానాశ్రయం అవుట్ పోస్ట్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

శంషాబాద్ ఏసీబీ శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా చెందిన %ూ%1 నిందితుడు కాతోజు అశోక్ ధనలక్ష్మి ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్టడీ అబ్రాడ్ కన్సల్టెన్సీ పేరుతో గత ఐదు సంవత్సరాల నుండి కార్యాలయాన్ని ఎల్బీనగర్ ప్రాంతంలోని బి.యన్.రెడ్డి టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నాడు.

21 సంవత్సరంలో కేరళకు చెందిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు తయారు చేసి పంపించే వ్యక్తితో పరిచయం ఏర్పడింది దీంతో విదేశాల్లో చదువుకునే కోరిక ఉండి అకాడమీ సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులనే టార్గెట్గా చేసుకుని ఒక సర్ఫ్ కట్టుకు దాదాపు 80 వేల నుండి లక్ష రూపాయల వరకు డబ్బులు తీసుకుని నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసే విదేశాలకు పంపుతున్నాడు. అదే క్రమంలో నల్గొండ జిల్లా పారేపల్లి గ్రామానికి చెందిన %ూ%2 పకీరు గోపాల్ రెడ్డి 2021 ఆగస్టులో నకిలీ సర్టిఫికెట్ కి తయారుచేసే కాతోచు అశోక్ను కలిశాడు అతను 80 వేల రూపాయలు తీసుకొని తమిళనాడుకు చెందిన మధురై కామరాజ్ యూనివర్సిటీ కి సంబంధించి బిఎస్సి కంప్యూటర్ సైన్స్ ఫేక్ డిగ్రీ సర్టిఫికెట్లు 2017- 18 సంవత్సరంలో పూర్తి అయినట్లు ఇచ్చాడు దాని సహకారంతో %ూ%2 ఫకీర్ గోపాల్ రెడ్డి అమెరికాలోని వెబ్ స్టార్ యూనివర్సిటీలో అడ్మిషన్ తీసుకున్నాడు రెండు సంవత్సరాలకు కాలేజీ ఫీజు 28,000 డాలర్స్ కట్టి 2023 నాడు యుఎస్ఎకు వెళ్లి అక్కడ కాలేజీ నందు 15 నెలలు చదువుకున్నాడు. అతను గత ఐదు నెలల కిందట మళ్లీ ఇండియాకు వచ్చి తిరుగు ప్రయాణంలో డల్లాస్ ఎయిర్పోర్ట్ లో ఇమ్రిగేషన్ ప్రాసెస్ లో యూఎస్ఏ అధికారులు 2 ఫకీర్ గోపాల్ రెడ్డి సర్టిఫికెట్లు చూడగా నకిలీవని గుర్తించి డిపోర్టు చేయడం జరిగిందన్నారు. అతను తిరిగి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు రావడంతో ఇక్కడ ఇరిగేషన్ అధికారి విచారించి నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ల వల్లే ఫకీర్ గోపాల్ రెడ్డి యూఎస్ఏ లో వీసా పొందినట్లు నిర్ధారించారు. 2 నిందితుడు పకీర్ గోపాల్ రెడ్డి ని అరెస్టు చేసి అతని ద్వారా 1 నిందితుడు కాతోజు అశోక్ నిర్వహించే ఎల్బీనగర్ బి.ఎన్.రెడ్డి లో నిర్వహిస్తున్న ధనలక్ష్మి ఓవర్సీస్ అప్రోడ్ స్టడీ కన్సల్టెన్సీ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించగా ఆ కార్యాలయంలో 17 మంది వ్యక్తులపై మధురై కామరాజ్ యూనివర్సిటీకి సంబంధించి, ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి మొత్తం 121 నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లను గుర్తించారు.

మంగళవారం నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న నిందితులు కాతోజు అశోక్, ఫకీర్ గోపాల్ రెడ్డిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 121 మదురై కామరాజ్ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, 10 లక్షల రూపాయలు నగదు, మూడు లాప్టాప్ లు, మూడు సెల్ ఫోన్లు, బ్యాంకు ఖాతా బుక్కులు, నకిలీ స్టాంపులు స్వాధీనం చేసుకొని ఇద్దరుని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. ఈ క్రేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. 1 నిందితుడు కతోజు అశోక్ 2020 సంవత్సరం నుండి ఇప్పటివరకు దాదాపు 15 మంది విద్యార్థులను నకిలీ సర్టిఫికెట్ తో విదేశాలకు పంపించినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విమానాశ్రయం అవుట్ పోస్ట్ సిఐ బాలరాజు, ఎస్సై సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు**

**చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ**

**చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు, ముడిమ్యాల గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ప్రారంభం**





**చేవెళ్ల జూన్ 03(ప్రజా జ్యోతి):** భూ సమస్యల పరిష్కారం కొరకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో భూభారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, గ్రామస్తులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ తెలిపారు. చేవెళ్ల మండల పరిధిలో ఆలూరు గ్రామంలో చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య నేతృత్వంలో రైతుల నుంచి 124 ఫిర్యాదు దరఖాస్తులను స్వీకరించమని నాలుగు ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించామని తెలిపారు. అలాగే ముడిమ్యాల గ్రామంలో 43 దరఖాస్తుల స్వీకరించమని డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ తెలిపారు. ముడిమ్యాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆర్డీవో చంద్రకళ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి వారి యొక్క భూ సమస్యలను విని దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులను గ్రామాలలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

**4వ తేదీన రెవెన్యూ సదస్సులు నిర్వహించే గ్రామాలు**

చేవెళ్ల మున్సిపల్ పరిధిలో 4 వ తేదీన కందవాడ వార్డులో ఎమ్మార్వో నేతత్వంలో, అలాగే నయాబ్ తాసిల్దార్ చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామస్తులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కమ్యూనిటీ హాల్ మరియు సిసి రోడ్ల శంకుస్థాపన

**పార్టీలు వేరైనా కలిసి అభివృద్ధి చేస్తాం**

**మంత్రి శ్రీధర్ బాబు**

**పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**

**టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మధుయాష్కీ**






ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి చంపాపేట్ డివిజన్ మధుర నగర్ కాలనీ లో కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా మంత్రి శ్రీధర్ బాబు, ఈటెల రాజేందర్ హాజరై వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు,ఈటెల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సద్వినియోగం చేసుకున్నట్లయితే ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది దానిలో భాగంగానే ఈ కాలనీలో ఈ భవనం ఏర్పాటు చేయడం జరిగింది ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలను నా వంతు కృషిగా ఏర్పాటుకు సహకరిస్తానని తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో అభివృద్ధి పనులను క్రింది స్థాయి వరకు చేరే విధంగా సహకరిస్తామని తెలియజేశారు మధు యాష్ కి గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పనులకు ఎల్బీనగర్ డివిజన్ కు అభివృద్ధి పనులకు సహకరిస్తా అని అన్నారు నా వంతు కృషిగా తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు ఈ ప్రారంభోత్సవం లో వంగ మధుసూదన్ రెడ్డి కార్పొరేటర్ , కొప్పుల నర్సిహ్మ రెడ్డి కార్పొరేటర్,,దయానంద్ గుప్తా కార్పొరేటర్ ,ముద్ద గౌని రామ్మోహన్ గౌడ్ మద్ది కరుణాకర్ రెడ్డి గోపాల్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంపాపేట్ డివిజన్, మాధవ నగర్ కాలనీ ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డి తెలియజేశారు.

ఈ ప్రారంభోత్సవంలో నేమాల బెనర్జీ, మోహన్ రెడ్డి, అనసూయ గౌడ్, వెంకటమ్మ సాంబమూర్తి, కోదండం, మణిపాల్ రెడ్డి దుర్గ నగర్ అధ్యక్షులు,,యాదగిరి రెడ్డి, జగన్ రెడ్డి, లక్ష్మీ నగర్ గణేష్ కాలనీ , ప్రేమ్ జీ, అంజిరెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**కులాలు అహేతుకం మతాలు నిషిద్ధం**



హుస్నాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం లోని పోతారం గ్రామంలో మంగళవారం త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- హుజూరాబాద్ కమిటీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సభ్యులు శ్రీదేవి, కుమారస్వామి, గోపి, ప్రియాంక, రామస్వామి , పద్మ, నరేష్, తిరుపతి, శ్రావణ్, రాహుల్, సరిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా తిరంగా ర్యాలీ




**పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం**

చేవెళ్ల జూన్ 03(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఆపరేషన్ సింధూర్ విజయం నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఉకకోత కోసిన భారత సైన్యానికి సంఘీభావంగా త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి పార్టీలకతీతంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో జాతీయ జెండాలను చేతపట్టుకుని కెవిఆర్ గ్రౌండ్ నుంచి శంకర్పల్లి ప్రధాన చౌరస్తా వరకు పార్టీలకతీతంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీ లో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మనం సైతం దేశం కోసం సైనికులకు సంఘీభావంగా తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. దేశం పైకి ఎవరు దాడి చేసిన త్రివిధ దళాలు వారి దాడులను తిప్పి కొట్టడానికి ఎప్పుడు సిద్ధంగా ఉన్నారన్నారు. పాక్ దేశంలోనే ప్రజలపై ద్వంద్వ నీతిని అవలంబిస్తుందని, ఉగ్ర ముక్కలు ఎన్ని కుట్రలు పన్నిన భారతీయులంతా ఒకటేనని తెలిపారు. ఈ దేశంలో ఉంటూ ఈ దేశం నాశనం కోరేవారు ఈ దేశంలో ఉండే హక్కు లేదని తెలిపారు. మన దేశం ఓడిపోతే మోడీ ఓడిపోయినట్టు కాదు అని దేశం అంటే మనమందరం ఓడిపోయినట్టు అని అన్నారు. దేశ సైనికుల పోరాట పటిమను కీర్తిస్తూ తిరంగా జెండాని చేత పట్టుకొని దేశంపై ప్రేమను చాటుతూ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల పట్టణమంతా భారత్ మాతాకీ జై వందేమాతరం అనే నినాదాలతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి చేవెళ్ల మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్, మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు మనయ్య శంకరపల్లి మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, నవాబుపేట మండల అధ్యక్షుడు చంద్రకాంత్, చేవెళ్ల సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి పాండురంగ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, గణేష్, కుంచం శ్రీనివాస్, శర్వలింగం, ఆడెట్ల శ్రీనివాస్, ఇంద్రసేన రెడ్డి, బొబ్బిలి కుమార్ గౌడ్, అశోక్, కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, గౌండ్ల కృష్ణ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, జై శంకర్, పత్తి సత్యనారాయణ, కృష్ణమోహన్, చీర శ్రీనివాస్ యాదవ్, రాజు, కరుణాకర్, నాగరాజు, సాయి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుందాం

**అన్నమయ్య జయంతి వేడుకల్లో టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్**



హైదరాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి) : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు దర్పణం పట్టే కళల వికాసంతో సమాజ శ్రేయస్సు దోహద పడతుందని టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ పేర్కొన్నారు. అన్నమయ్య జయంతి వేడుకల్లో భాగంగా జైజవాన్, జై కిసాన్, జై కళాకార్ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో నిర్వహించిన అన్నమయ్య సంగీత, నృత్యోత్సవాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు సంగీత, నృత్యోత్సవాల చేపట్టి కళాకారులను, గురువులను ప్రోత్సహిస్తున్న జై జవాన్, జై కిసాన్, జైకళాకార్ సంస్థ అధ్యక్షుడు లయన్ డాక్టర్ కెవి.రమణారావు అభినందనీయులని కొనియాడారు. అన్నమయ్య సంకీర్తనలకు నృత్యాభినయంతో సభికులను ఆకట్టుకున్న కళాకారులను జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. నాట్య గురువులు జక్కిడి ప్రసన్న రెడ్డి, బి.నికిత, అయితేపల్లి శ్వేత, రాచంరెడ్డి కీర్తి, ఎన్.ఛాయా చంద్రిక, సుధా కామేశ్వరి వేమూరి, గాజుల నర్మద, పెరిని రాజేందర్, వాణి చంద్ర, మల్లిపూడి మనిషా గుప్తా, కొండపల్లి నవ్య, బి.నిక్షిత లతో పాటు సంగీత గురువులు వెంకట ప్రమోద్ కుమార్, భవాని, కావురి నాగజ్యోతి, నెయవెల్లి విజయలక్ష్మి, నిమ్మగడ్డ కళ్యాణి, కొండపల్లి నవ్య, ఘనంగా సత్కరించి అభినందించారు. జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి మునిరత్నం, ఐరముని శేఖర్, జై జవాన్, జై కిసాన్, జై కళాకార్ సంస్థ ప్రతినిధులు లలిత కుమారి, వసుధ, మారుతీ వరుణ్ పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం" వినూత్న కార్యక్రమం




హుస్నాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి): పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. మంగళవారం హుస్నాబాద్ మండలం రైతు వేదిక లో విత్తన పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రేయ తెలిపారు. ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం ప్రధాన ఉద్దేశం అన్నారు. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, అగ్రి పాలిటెక్నిక్ తోర్నాల రాజా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, సహకార సంఘ చైర్మన్ బోలిశెట్టి శివయ్య, ఏఈఓ లు వెంకట్ శివరాం, విజయ్, సంగీత, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు



హుస్నాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి):సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా మంగళవారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. హరీష్ రావు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, మాజీ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి అన్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, వాల సుప్రజా, కొంకట నళిని దేవి, బొజ్జ హరీష్, డాక్టర్ కొంకటి రవి, లక్ష్మణ్ నాయక్, వాల నవీన్ రావు, యండి ఆయూబ్, బొజు రవిందర్, గంధె చిరంజీవి, కాసర్ల సాగర్, బత్తుల జగ్జీవన్, గద్దల రమేష్, శ్రీనివాస్, భూపతి రెడ్డి, గడ్డం సదానందం నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పై విశ్వాసం ఉంది

### ఆత్మీయ కలయిక ఏడుపాయలలో

### టీఎంయు అధ్యక్షుడు అశ్వథామ రెడ్డి




మెదక్ ప్రతినిధి( ప్రజాజ్యోతి ) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన మాకు పూర్తి విశ్వాసం వుందని టీఎంయు రాష్ట్రనాయకులు, వ్యవస్థాపక అధ్యక్షులు అశ్వథామ రెడ్డి స్పష్టం చేశారు. ఏడుపాయలలో మంగళవారం ఆర్టీసీ నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయికకు ముఖ్య అతితులుగా విచ్చేసి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన కార్మిక నాయకులను ఉద్దేశించి అయన మాట్లాడారు కార్మికుల సమస్యలు తీర్చాలి అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం.

సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశారు. కానీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం ఉంటుంది అని చెప్పారు.మేనిఫెస్టో లో చెప్పిన విధంగా ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మేడే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉందని అన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి మంత్రి తో చర్చించండి వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం ఎలా



ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అని ముఖ్యమంత్రి మాట్లాడిన తీరును గుర్తు చేశారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు మీ కోసమే ఖర్చు చేస్తాం.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. అందుకే ఒకసారి ఆలోచించండి అని రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు– చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కు తోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని సిఎం చెప్పిన మాటలపై ఇంకా విశ్వాసం ఉందని అశ్వథామ రెడ్డి తెలిపారు.

ఎం. ఆర్. కే. రావు, శాఖయ్య, అశ్వక్, వెంకన్న, నర్సిములు, ముత్యం, హన్మయ్య, కృష్ణారెడ్డి, వెంకట్ గౌడ్, శ్రీనివాస్, రమేష్, ఫయాజ్, హుస్సేన్, అజీమ్, సంగమేశ్వర్, శంకర్,సత్యనారాయణ, రమేష్, గులాం హుసేన్, రాజు,జ్యోతి, ప్రమీల, సందీప, వాణి తదితరులు 150 మంది కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## చెంగోల్ పాఠశాలను పరిశీలించిన పంచాయతీ రాజ్ శాఖ ఈఈ

### డి ఎం ఎఫ్ టి ద్వారా ఐదు లక్షల నిధులు

### త్వరలోనే పాఠశాల ప్రాంగణంలోని రాళ్లను తొలగిస్తాం

### పంచాయతీరాజ్ శాఖ ఈఈ సత్యనారాయణ రెడ్డి



తాండూర్ జూన్ 3 ప్రజా జ్యోతి :– వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చెంగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న రాళ్లగుటను తాండూర్ సబ్ డివిజన్ పంచాయతీరాజ్ శాఖ ఈఈ సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం నాటికి పాఠశాల ఆవరణలో ఉన్న రాళ్లగుట్టను తొలగించేందుకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రూ 5 లక్షల నిధులను విడుదల చేయడం జరిగిందని చెప్పారు. రాళ్లగుట్ట తొలగడంతో పాఠశాలలో విద్యార్థులకు అనువైన ప్రాంతంగా మార్చబోతున్నామని చెప్పారు. పాఠశాల పరిసర ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలను అప్రమత్తం చేసి రాళ్లను తొలగించడం కోసం ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

### ప్రభుత్వబడులను కాపాడుకుందాం

### టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్




జగదేవపూర్: జూన్ 03(ప్రజాజ్యోతి)జగదేవపూర్ మండలం అనంతసాగర్ లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార, కళాజాత కార్యక్రమంలో భాగంగా సాగిన బహిరంగ సభలో టీ పి టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవం గల ఉపాధ్యాయుల బోధన ద్వారా నాణ్యమైన గుణాత్మక విద్య లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, డిజిటల్ బోధన, కంప్యూటర్ శిక్షణ, పౌష్టికాహారం మధ్యాహ్న భోజనం, అల్పాహారంగా రాగిజావా, ఉచిత ఏకరూప దుస్తులు, ఎ గ్రాగునీరు టాయిలెట్ లాంటి సకల సౌకర్యాలతో, విద్యార్థులను ఎ పోటీపరీక్షలకు సంసిద్ధులను చేస్తామని తల్లిదండ్రులకు హామీలను ఇస్తూ విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి టీపీటీఎఫ్ సంఘం కృషి చేస్తుందని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అందుబాటులో ఉన్న ప్రభుత్వ బడులను కాపాడుకొని, అభివృద్ధి చేసుకోవల్సిన అవసరం ఉంది తెలిపారు. ఈ కార్యక్రమంలోహా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ బడి మీ అందరిదని మీ కష్టార్జితమే మా జీతాలు అని అందుకే పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డి.రాజయ్యహొజిల్లా ప్రధాన కార్యదర్శి యస్. నరేందర్ ,గజ్వేల్ జోన్ కన్వీనర్ జె.శ్రీనివాస్, పాపిరెడ్డి సీనియర్ నాయకులు రాంచంద్రం, రాజులు, సత్తయ్య, నేతి శంకర్,నర్సింలు గౌడ్,రాములు, శ్రీనివాస్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సహాయ పరికరాల కోసం నిర్వహించే శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా సంక్షేమ అధికారి జయసుధ



వికారాబాద్ ప్రతినిధి, జూన్ 03(ప్రజా జ్యోతి): దివ్యాంగులు కోసం జూన్ 9న (సోమవారం) శిబిరాన్ని బాలికల ఉన్నత పాఠశాల, కోడంగల్, వికారాబాద్ జిల్లా యందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి జయసుధ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం ఏడిఐపి పథకం కింద గుర్తించబడి అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయాలు, ఉపకరణాలను అందించడం కోసం జిల్లాలో భారత ప్రభుత్వ ఏడిఐపి పథకం కింద దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రైసైకిల్స్, హ్యాండ్ ప్రొపెల్డ్ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ వంటి సహాయక పరికరాలను సూచించడానికి ఒక్క రోజు శిభిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు వైకల్య ధృవీకరణ పత్రం (అన్ని సహాయ ఉపకరణాలకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరి) ఉండాలని తెలిపారు. అదేవిధంగా సంబంధిత దివ్యాంగ లబ్ధిదారుడు లేదా వారి సంరక్షకుల అన్ని వనరుల నుండి నెలవారీ ఆదాయం రూ. 22,500 లేదా అంతకంటే తక్కువ ఉన్నట్లు చూపించే ఆదాయ రుజువు కాపీ (ప్రభుత్వ అధికారికంగా లేదా సర్పంచ్, మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ లేదా బిపిఎల్ రేషన్ కార్డ్ లేదా దివ్యాంగ పెన్షన్ రుజువు ద్వారా జారీ చేయబడింది), దివ్యాంగ జన ఆధార్ కార్డు కాపీ, యుడిఐడి (ప్రత్యేక వైకల్య గుర్తింపు) కార్డుతో శిబిరానికి హాజరు కావాల్సిందిగా ఆమె తెలిపారు. ఏదేని సమాచారం నిమిత్తం ఫోన్ నెంబర్. 824 756 6442 ను సంప్రదించవలసినదిగా ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.

# హరీషన్నది తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర

### పేటలో హరీష్ జన్మదిన వేడుకల సందర్భంగా రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి




**అందోలు, జూన్03, (ప్రజాజ్యోతి):** తెలంగాణ అభివృద్ధిలో హరీష్ అన్నది కీలకపాత్ర అని జోగిపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల సందర్భంగా రాష్ట్ర నాయకులు పట్లోల్ల జైపాల్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు తమకు ఎంతో ఇష్టమైన నాయకుడు హరీష్ రావు జన్మదినం సందర్భంగా జోగిపేట పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ తమ అభిమాన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారికి నమ్మిన బంటైన హరీష్ అన్న తెలంగాణ ప్రజల ఆశా కిరణం అని, ఓటమి ఎరుగని నాయకుడని, తెలంగాణ రాష్ట్ర అభవృద్ధిలో కీలక భూమిక పోషించిన నాయకుడు, ఇరిగేషన్ శాఖ మంత్రిగా వుండి తెలంగాణను సస్యశ్యామలం చేయడం కోసం కెసిఆర్ తలపెట్టిన భగీరథ ప్రయత్నం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులను అన్ని తానై అవిరల కృషి చేసిన మానవ యంత్రం హరీష్ రావు అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ఆర్థిక మంత్రి గా.. ఆరోగ్య శాఖ మంత్రి గా.. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయించి, దేశానికి రోల్ మోడల్ గా చేయడంలో హరిషన్న పాత్ర కొనియాడ తగిలినదని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు అందోల్ నియోజక వర్గ అభివృద్ధికి హరీష్ రావు విశేష కృషి చేశారని, అందుకు వారి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజల పక్షాన, అందోల్ జోగిపేట మున్సిపల్ ప్రజల పక్షాన హరీషన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి నాగభూషణం, మాజీ ఎంపిపిలు రామా గౌడ్, బాలయ్య, ఆర్జునయ్య సీనియర్ నాయకులు చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, శంకరయ్య, సార శ్రీధర్, నాయకులు ఖాజా పాషా, పెండ గోపాల్, మహేష్ యాదవ్, బిర్లా శంకర్, వూస నాగరాజు, నాయికొటీ అశోక్, జే.విజయ్ కుమార్, ఎండీ. గోరె, రఫీక్, అక్సాన్ పల్లి రాజు, దుర్గేశ్, కరుణాకర్, పరిపూర్ణం, లక్ష్మణ్, సల్మా ఖాన్ భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# కనుల పండుగ ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట వేడుకలు

### ఆధ్యాత్మిక కేంద్రంగా గూడూరులోని శ్రీ గురు పీఠం

### గురు పీఠం ఫౌండర్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్.











**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 03:** ఎనభైనాలుగుక్షలజీవరాసుల్లో చాలా గొప్పనైనది, పవిత్రమైనది,అరుదైనది ఈ మానవజన్మ. పుణ్య పాపములఫలితంగా ఏర్పడ్డ ఈజన్మ పుణ్య ఫలితంగా సుఖాలను,పాపఫలితంగా దుఃఖాలను అనుభవిస్తూ ఉంటుంది.ఏ మనిషీ దుఃఖాలను కోరుకోడు.మరి దుఃఖములు కలుగకుండా కేవలం సుఖాన్ని పొందాలంటే సత్కర్మలను ఆచరిస్తూ పుణ్యాన్ని సంపాదించు కుంటేనే సాధ్యమవుతుంది.అలా సత్కర్మలు చేయడానికి ఒక మార్గనిర్దేశకుడు కావాలి ఆ మార్గనిర్దేశకుడే గురువు అని చెప్ప బడతాడు.అంటే పవిత్రమైన మానవ జన్మ సార్ధకం కావాలంటే సుఖ సాధనమైన పుణ్యసంపాదనము చేయాలన్నా,చివరగా ఏది సత్యము ఏది అసత్యమనే జ్ఞానాన్ని పొంది పరమ పురుషార్థమైన మోక్షాన్ని పొందాలంటే, గురువే ప్రధానము. భారతదేశంలో ఎన్నో గురుస్థానములు ఉన్నప్పటికినీ కేవలం గురువుకొరకే ఒక ప్రత్యేకమైన పీఠము స్థాపించి తద్వారా మానవులకు సుఖసంతోషాలను, శ్రేయస్సును కలుగజేయాలనే నా సంకల్పమే,ఈ శ్రీ గురు పీఠ స్థాపనకు మూలం.

**శ్రీగురుపీఠం ప్రత్యేకత.. ప్రాముఖ్య**

ప్రతి మానవుడు దుఖులను కోరుకోడని, దుఖము కలగకుండా. సుఖాన్ని పొందాలని అనుకుంటే సత్కర్మలను ఆచరించాలి. సత్కర్మలు చేయడానికి ఒక మార్గనిర్దేశకుడు కావాలి. ఆ మార్గనిర్దేశకుడే గురువు. దేశంలో ఎన్నో గురు స్థానాలు ఉన్నప్పటికి గురువులను ఒక ప్రత్యేకమైన పీఠమును స్థాపించి మనుషులకు సుఖ సంతోషాలను, శ్రేయస్సును కలుగజేయ సంకల్పమే గూడూరులో నూతనంగా నిర్మించిన శ్రీగురుపీఠం ప్రత్యేకత

**శ్రీదత్తాత్రేయ మహాస్వామి ఆవిర్భావం.......**

శ్రీదత్తాత్రేయ మహాస్వామి ఆవిర్భావం అవదూత అవతారమని తనను దర్శించాలనుకున్న భక్తులకు ఎన్నో కఠిన పరీక్షలు పెడతారని, దత్తాత్రేయ స్వామి ఎవరిని సంహారించలేదని, తప్పు చేసిన వారిని శిక్షించి సన్మార్గంలోకి తీసుకురావడమే స్వామివారి అవతారం.భక్తి, ప్రేమలతో తనను స్మరించినంత మాత్రముననే మనకు దత్తమవుతారు.

**జూన్ 3 నుంచి ప్రతిష్ట మహొత్సవాలు**

గుంటూరు విష్వయోగి విశ్వంజీ మహారాజ్ గారి ఆశీస్సులతో జూన్ 3 నుండి 5 వరకు శ్రీగురుపీఠంలో శ్రీ దత్తాత్రేయ మహా స్వామి, శ్రీ షిరిడీ సాయినాథుని విగ్రహా ప్రతిష్ట మహొత్సవాలను శ్రీగురుపీఠం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ట్రస్టు చైర్మన్ శ్రీ జి. శివకుమార్ గౌడ్ శ్రీమతి రమాదేవి దంపతులు తెలిపారు. జిల్లాలోని స్వామివారి భక్తులు, అతిరథ మహారధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

**వియత్నాం మార్బుల్స్ విగ్రహాల ఏర్పాటు.....**

శ్రీగురుపీఠంలో ఏర్పాటు చేయబోయే విగ్రహాలను రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్లో ముఖేష్ భరద్వాజ్ ద్వారా వియత్నాం మార్బుల్స్ విగ్రహలు తయారు చేయించారు. అక్కడి నుంచి తీసుకువచ్చిన ఈ విగ్రహాలు ప్రతిష్ట కోసం సిద్ధంగా ఉన్నాయి. ఇక్కడ వియత్నాం విగ్రహాల ఏర్పాటు కూడ ఒక అద్భుతమే

మండల పరిధిలోని గూడూరులో శ్రీగురుపీఠం నిర్మాణం పూర్తి కాగా, విగ్రహ ప్రతిష్ట కోసం భక్తులు ఎదురు చూస్తున్నారు. విగగ్రహ ప్రతిష్ట పూర్తి అయితే గూడూరు మరో ఆధ్యాత్మి కేంద్రంగా మారనున్నది. ఆధ్యాత్మిక గొప్పదనం తెలియజేయుటకు, భగవత్ ధ్యానం, మానవ సేవ, నిరంతరం భగవంతుని నామస్మరణ జరిగి ప్రజలందరికి జ్ఞానోదయం కలిగించాలనేదే శ్రీగురుపీఠం ఉద్దేశం. రాష్ట్రంలోనే ఇక్కడి ప్రాంతాన్ని మరో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రసాద్ ట్రస్టు చైర్మన్, అశోక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, శ్రీ సాయిదర్బారు నాగారం చైర్మన్ బగలాముఖీ ట్రస్టు సభ్యులు. హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో శ్రీగురుపీఠం నిర్మాణానికి సంకల్పించారు. శివకుమార్ గౌడ్ పౌండర్ చైర్మన్ గా ఆధ్యాత్మికత కలిగిన 10 మంది సభ్యులతో శ్రీగురుపీఠం ట్రస్ట్ ఏర్పాటు చేశారు. గూడూరులో 2 కోట్లు రూపాయలకు పైగా విలువ చేసే తన 18 గుంటల పట్టా భూమిని శ్రీ గురుపీఠం పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. అందులో నూతనంగా శ్రీగురుపీఠం నిర్మాణానికి గుంటూరు శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ కరకమలములచే గత ఏడాది ఆగస్టు 8న అంగరంగ వైభవంగా శిలాన్యాసం చేసుకొని దాతల విరాళాలతో గుడి నిర్మాణం చేసారు.

**శ్రీ గురు పీఠంలో జలాధివాసం**

శ్రీ గురు పీఠంలో జూన్ 3న జరిగే శ్రీ గణేశ సహిత శ్రీ దతా త్రేయ మహాస్వామి, శ్రీ శ్రీపాద వల్లభలు, శ్రీ నృ సింహ సరస్వతి, శ్రీ మా ణిక్య ప్రభు, శ్రీ అక్కలకోట స్వామి సమర్థ, శ్రీ సాయి నాథ మహారాజ్ వారికి జులాదివాసం జరపడానికి కాకినాడ యానం నుంచి సముద్ర జలాలను, మానస సరోవరం నుంచి తెచ్చిన జలాలు, యమునోత్రి గంగోత్రి, త్రివేణి సంగమం, సరస్వతి పెష్కరాల జలాలు, మంత్రాలయం నుంచి తుంగభద్ర జలాలను, బీచుపల్లి నుంచి కృష్ణా నది జలాలను, బాసర నుంచి గోదావరి జలాలను, కుంభమేళాలనుంచి తెచ్చిన మహా కుంభమేళా పరమ పవిత్రమైన జలాలతో జలాధివాసము నిర్వహించబడుతుందని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ తెలిపారు.

**శ్రీ గురు పీఠం ట్రస్ట్**

గౌరవ సభ్యులు ::

2. శ్రీమతి రమాదేవి, 3. శ్రీ సూర్యం కుమార్ గౌడ్

4. శ్రీ శ్రీనివాస్ గౌడ్

5. శ్రీ వై రాజా రమణా గౌడ్

6శ్రీ పబ్బ మహేష్ గుప్తా

7. శ్రీ మారెళ్ళ మోహన్రావు

8. శ్రీ నోముల హనుమంతు

9.శ్రీ రాజ్యం బిక్షపతి

10.శ్రీ శాస్తుల వామన్ శర్మ గారు

పై ట్రస్టు గౌరవ సభ్యుల సహకారంతో శ్రీ గురు పీఠం ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేయడానికి ఏర్పాటు చేస్తున్నారు

**అన్న సమారాధన.**

భక్తులు శ్రేయోభిలాషులు అందరూ ఈమహత్తర కార్యక్రమానికి విచ్చేసి దత్తగురువులు అయిన శ్రీదత్తాత్రేయ మహాస్వామి పరంపర గురువుల ఆశీస్సులు పొందాలని శ్రీగురుపీఠం సభ్యులు సవినయముగా ఆహ్వానిస్తున్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా షెడ్యూల్డ్ కులాల**

**అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి**



వికారాబాద్ ప్రతినిధి, జూన్ 03(ప్రజా జ్యోతి): 2025-26 సంవత్సరమునకు గాను జిల్లాలోని అర్హులైన యస్. సి . కులమునకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల నుండి బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ యందు 1 వ తరగతికి ( డేస్ స్కాలర్) తో పాటు 5 వ తరగతికి (రెసిడెన్షియల్) లలో ప్రవేశములకై దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి పి.కమలాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు వికారాబాద్ జిల్లాకి చెందిన వారై ఉండాలని , తలిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలవారికి రూ. 2.00 లక్షలు, గ్రామీణ ప్రాంతాలవారికి 1.50 లక్షలకు మించని వారై ఉండాలని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు దిగువ చూపిన ధృవపత్రములు జతపరిచి తేది 16.06.2025 లోగ అన్ని కార్యాలయముల పని దినములలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో గల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖా కార్యాలయము యందు సమర్పించాల్సిందిగా ఆయన తెలిపారు. అలాగే ప్రతి కుటుంబంలో నుండి ఒక్కరికి మాత్రమే అర్హత ఉంటుందని అన్నారు. 1వ తరగతి లో ప్రవేశముకు దరఖాస్తు చేసుకోను విద్యార్థులు కులము, ఆదాయము, స్థానిక, రెసిడెన్స్ తదితర ధృవ పత్రములు మీ సేవ నుండి పొందినవి, పుట్టిన తేది సర్టిఫికెట్ 01.06.2019 నుండి 31.05.2020 ల మధ్య జన్మించిన వారై ఉండాలని ఆయన తెలిపారు. 5 వ తరగతి లో ప్రవేశముకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కులము, ఆదాయము, స్థానిక ,రెసిడెన్స్ తదితర ధృవ పత్రములు మీ సేవ నుండి పొందినవి, 4 వ తరగతి పాసైన బోనఫైడు సర్టిఫికెట్ సమర్పించాల్సిందిగా ఆయన తెలిపారు. ఇతర సమాచారము, దరఖాస్తు ఫారము కొరకు వికారాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా కార్యాలయము కలెక్టరేట్ కాంప్లెక్స్ రూమ్ నెం యఫ్ 10 యందు సంప్రదించ వలసిందిగా ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## గ్రామ గ్రామాలకు నాణ్యమైన విత్తనాలు

**శాస్త్రవేత్త డా.స్వామి**

**వ్యవసాయ అధికారి రాజశేఖర్**



మాసాయిపేట్ జూన్ 3 (ప్రజా జ్యోతి) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో “ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం” కార్యక్రమం మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగిందని వ్యవసాయ అధికారి స్వామి తెలిపారు. ఈ కర్యక్రమంలో రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తయారు చేసిన నాణ్యమైన వరి మరియు పెసర విత్తనాలను ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా విత్తనాన్ని తీసుకున్న రైతులు వారి పొలంలో విత్తనాన్ని స్వయంగా ఉత్పత్తి చేసి ఇతర రైతులకు మరియు భావితరాలకు అందించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డా. స్వామి, వ్యవసాయ అధికారి రాజశేఖర్, ఏఈఓ రజిత , ఏటీఎం కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు

# వర్షాకాలంలో దోమకాటుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**కార్పొరేటర్ హమీద్ పటేల్**




శేరిలింగంపల్లి, జూన్ 03 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలో దోమ కాటుకి గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. మంగళవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో వన్ డే- వన్ వార్డు ఏంటోమాలజీ కార్యక్రమాన్ని కొండాపూర్ డివిజన్ వార్డు కార్యాలయం నుండి స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంజయ్య నగర్ కాలనీ వీధుల్లో స్థానిక నాయకులు, అధికారులు,సిబ్బందితో కలసి దోమలు నివారణ, వ్యాధులు, పరిసరాల పరిశు భ్రత, ఆవశ్యకత వంటి విషయాలపై ప్రజలలో అవగాహనా కల్పిస్తూ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా అంజయ్య నగర్ కాలనీ లో పలు వీధులలో ఉన్న చెత్తను సిబ్బందితో తొలగించడం జరిగింది. ప్రతి ఇల్లు తిరుగుతూ అశుభ్రతగా ఉన్న ఇండ్లలో ఉన్న వారికీ వారి పరిసరాల పై అవగాహనా కల్పిస్తూ, శుభ్రతను పాటించాలని, దోమలు నివారణ కోసం చెయ్యాలసిన చర్యలు గూర్చి కార్పొరేటర్ హమీద్ పటేల్ వివరించారు. దోమల నివారణ కోసం, ముందుగా దోమల పెరుగుదలకు సహాయపడే ఇండ్ల పరిసరాలలో నిలిచిన నీటిని తొలగించాలని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. దోమలు నివారణ కోసం కీటక వికర్షకాలు వాడలని,చేతులకు, కాళ్లకు పొడవాటి రక్షణ దుస్తులు ధరించలన్నారు. ముఖ్యంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. దోమలు నిలిచిన నీటిలో గుడ్లు పెడతాయి, కాబట్టి ఆ యొక్క ఆ నీటిని తొలగించాలన్నారు. సిట్రోనెల్లా, లావెండర్,తులసి వంటి దోమల నివారణ మొక్కలను ఇంటి చుట్టూ స్థలం ఉంటే నాటుకోవటం లేదు అంటే కుండీలలో ఆ యొక్క మొక్కలను పెంచుకోవటం చెయ్యాలని ప్రజలకు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు. నీటి కుండీలు, టబ్బులు, టైర్లలో మరియు ఇతర కంటైనర్లలో ఉన్న నీటిని ఖాళీ చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా ఏంటోమాలజీ ఏఈ తనూజ, ఇంచార్జి అబ్దుల్ సత్తార్, సూపెర్వైజర్ లత, మహేందర్, శానిటేషన్ సూపెర్వైజర్ కిరణ్ కుమార్ రెడ్డి, యస్ఎఫ్ఏ రమేష్, హెల్త్ డిపార్ట్మెంట్ విజయ్, సీనియర్ నాయకులు నరసింహసాగర్, రూప రెడ్డి, రఫియా బేగం, జుబెర్, స్వామి సాగర్, ప్రవీణ్ గుప్తా, ఆంజనేయులు సాగర్,సాయి బాబా సాగర్, తిరుపతయ్య,కృష్ణ, ఆంజనేయులు,సీతా రామ్, రవి, చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**






వికారాబాద్ ప్రతినిధి, జూన్ 03(ప్రజా జ్యోతి): పెన్షన్లకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద రైతు ఆత్మహత్య కుటుంబాలు, వితంతు పెన్షన్ ప్రతిపాదనలు తదితర అంశాలపై సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ జిల్లా అదనపు కలెక్టర్ లు, డీఆర్డీఓ, రెవెన్యూ భాగాల సంబంధించిన అధికారులతో జూమ్ సమావేశం ద్వారా సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ... ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి ఆర్థిక సహాయం పొందే విధంగా దరఖాస్తుల స్వీకరించి ప్రతిపాదన రూపొందించాలన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం నుండి పెన్షన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జూమ్ సమావేశంలో కలెక్టరేట్ నుండి డి, హెచ్ సూపరింటెండెంట్ లు వెంకటేశ్వర్లు, నేమత్ అలీ, ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ మహమూద్ అలీ, డిపిఎం నర్సింలు పాల్గొన్నారు.

## నీటి సమస్యను తీర్చిన మాజీ కౌన్సిలర్ తాహెర్ అలీ



పరిగి, జూన్ 03 (ప్రజాజ్యోతి) :పరిగి పరిధి 14 వ అవార్డు ఖాన్ కాలనీలో గత రెండు రోజులుగా బోరు మోటర్ స్టార్టర్ కాలిపోయి కాలనీ వాసులకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడడంతో మంగళవారం 14 మాజీ కౌన్సిలర్ సమీప మీర్ తాహెర్ అలీ స్థానికంగా అందుబాటులో లో లేనందున మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య తో ఫోన్ ద్వారా తెలుపగా కమీషనర్ మున్సిపల్ సిబ్బంది ని పంపి వేంటనే బోరు స్టార్టర్ ను బోర్డును ఫిట్ చేయించారు. అనంతరం మీర్ తాహెర్ అలీ మాట్లాడుతూ నేను గత రెండు రోజులుగా స్థానికంగా అందుబాటులో లేకపోవడం వలన జాప్యం జరిగిందని, విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ కమిషనర్ కి సమాచారం ఇవ్వడంతో వారు సానుకూలంగా స్పందించడంతో తక్షణమే మున్సిపల్ సిబ్బంది వచ్చి మోటర్ కి బోర్డు బిగించారని అన్నారు. పదవి వున్న లేకున్న కాలనీవాసులకు ఎటువంటి నీటి సమస్య ఏర్పడకుండా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రత్యేకంగా నీటి సమస్య గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానని మాజీ కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ తెలిపారు.



# రైతులు ప్రతీ చిన్న భూ సమస్యను భూ భారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**




సంగారెడ్డి , జూన్ 3 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :- నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వ హించనున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.అందులో భాగంగా సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో టీజీఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రైతులు ఏ చిన్న, భూ సమస్యనైనా రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.భూ భారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు.నేటి నుంచి 20 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మిగిలిన అన్ని " ప్రజల వద్దకే రెవెన్యూ నినాదం'తో సదస్సులు నిర్వహిస్తాం అని, అన్ని రెవెన్యూ గ్రామాలకు తహసీల్దార్ కూడిన బృందం వెళ్లి ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, పరిష్కరిస్తుందన్నారు.వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడుఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సమస్యలు పరిష్కరిస్తారన్నారు. అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. భూ సమస్యలను అధికారులు మానవీయ కోణంలో పరిష్కరించాని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. టీజీ







ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతుల చుట్టం అని ,గతంలో ధరణి తో రైతులు ఇబ్బంది పడ్డారని ,కార్యాలయాల చుట్టూ,కోర్టు ల చుట్టూ



తిరిగారన్నారు.ముఖ్య మంత్రి మాట ప్రకారం అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారని అన్నారు. వ్యక్తికి ఆధార్ భూమికి భూదార్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని హామీలు అన్ని నెరవేరుస్తున్నారని, 6 గ్యారంటీల అమలు తప్పకుండా చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఖాసిం బేగ్, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**డి.ఈ.ఓ రమేష్ కుమార్**



నాగర్ కర్నూల్, జూన్ 03 ప్రజా జ్యోతి జిల్లా విద్యా శాఖ మరియు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,కేజీబీవీ మోడల్ స్కూల్,అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూదేశ భవిష్యత్ ను నిర్ణయించే స్థాయికి ఆడపిల్లలు ఎదగాలని అందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు.దురదృష్టవశాస్తు కొంత మంది అసాంగిక కార్యకలాపాలకు పాల్పడుతూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు మానవతా విలువలు నేర్పించాలని,మైనర్ పిల్లలకు వ్యక్తిగత శుభ్రత,శరీర పెరుగుదల మార్పులు,దాని పర్యావసనాల గురించి వివరించాలని,పేరెంట్స్,టీచర్స్ మీటింగ్స్ కండక్ట్ చేసినప్పుడు వ్యక్తిగతవిషయాలను చర్చించాలని బాల్య వివాహాలను నిరోధించాలని,లైంగిక దాడి బాధితులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వివరించాలి.సైబర్ ట్రాఫికింగ్ చాలా వేగంగా వ్యాప్తి చెందుతున్న ఒక నేరపూరిత చర్య అని, మొబైల్ ఫోన్ నిత్య జీవితంలో భాగమయిందని మొబైల్ ద్వారా వచ్చే నష్టాలను వివరించాలని అన్నారు శోభా రాణి మాట్లాడుతూ పిల్లలు ప్రమాదం ఉందని గమనిస్తే వెంటనే 1098,100,181,1930 టోల్ ఫ్రీ నంబర్లను ఉపయోగించాలని అన్నారు.ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రతి వారం ఒక కొత్త విషయం పై అవగాహనా కల్పించాలని వ్యక్తిగత శు భ్రతలో,ఆపదలో ఎలా రిపోర్ట్ చేయాలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ రెండు రోజుల శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది,సైబర్ నేరాలను ఎలా అరికట్టాలి అనే అంశాలను వివరించడం జరిగింది.

ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్ కుమార్, షరీఫ్ ఉద్దీన్, ప్రిన్సిపాల్ వేణు,ప్రజ్వల,స్టేట్ కోఆర్డినేటర్ సురేష్ కుమార్,

కోఆర్డినేటర్ రాము,నాగర్ కర్నూల్ జిల్లా కేజీబీవీ,మోడల్ స్కూల్,అర్బన్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్ మాకు న్యాయం చేయండి,

**పూర్వకాలం బాట ఆక్రమణ ప్రహరి గోడ నిర్మాణం.**

**పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం.**



ధారూర్ జూన్ 03( ప్రజా జ్యోతి) పూర్వకాలం నుండి కాలనీలో అందరికీ వెళ్లడానికి ఉన్న బాటను ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మాణం చేస్తున్నరని వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మాణంలో నిలిపివేసి న్యాయం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. మండల పరిధిలోని అంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఓ కాలానికి పూర్వం నుండి ఎడ్లబండ్లు పశువులు వాహనాలు మనుషులు నిత్యం అదే దారి నుండి వెళ్లేవారు అదే గ్రామానికి చెందిన మల్లేష్ తన



రాజకీయ పలుకుబడితో నన్ను ఎవరు ఏం చేస్తారు అంతా నా ఇష్టం మీరెవరు చెప్పడానికి అంటూ తన పలుకుబడితో బాటలు ఆక్రమించుకొని దర్జాగా కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టాడు.దీంతో కాలనీ కి వెళ్లే ప్రధాన రహదారిని అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణం చేస్తున్నాడని తేదీ:16-05-25. నాడు కాలనీవాసులు గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు.దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్రమ నిర్మాణం చేపట్టకూడదని పళ్ళు మారులు చెప్పినా కూడా వినకుండా అక్రమ నిర్మాణం పనులు చేపట్టాడు.దీంతో పంచాయతీ కార్యదర్శి ఫలితం శూన్యంగా మారింది.కాలనీవాసులు కొంతమంది సోమవారం కలెక్టర్ సార్ మాకు న్యాయం చేయండి అని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సంబంధిత మండల అధికారులు వెంటనే ఆ ప్రదేశాన్ని పరిశీలించిఅక్రమ నిర్మాణాన్ని ఆపాలని కాలనీవాసులు కోరుతున్నారు.

- నిజంతు చూస్తా అని బెదిరిస్తున్న మల్లేశం.

అక్రమంగా బాటను ఆక్రమించుకొని నిర్మాణం చేస్తున్నాడని పిర్యాదు చేస్తే ఆ ఒంటరి మహిళాను నీకు దిక్కు ఎవరు ఉన్నారు.నాపైనే పిర్యాదులు చేస్తావా నిన్ను చంపుతా అని బెదిరిస్తున్నాడని మంగమ్మ తెలిపారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన నాగసముందర్ఉపాధ్యాయురాలు సరిత,



ధారూర్ జూన్ 03(ప్రజా జ్యోతి ) ఉత్తమ బోధన పద్ధతులు ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధనోపకరణములను ఉపయోగించి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడేవిధంగా బోధనోపకరణములను తయారు చేసి, అధికారుల మన్ననలందుకొని రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాథమిక పాఠశాల నాగసముందర్ ఉపాధ్యాయురాలు సరిత ను ప్రధానోపాధ్యాయులు అశోక్ మరియు ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు.తను ఇంకా ఇలాంటి ఉపకరణముల ద్వారా చేసిన ప్రదర్శనలు మిగత ఉపాధ్యాయ లోకానికి ఆదర్శం కావాలని తెలిపారు.



# మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పటేల్ గెజిట్ కోసం బీసీ చైర్మన్ కి వినతిపత్రం



**కుత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరుకాపులకు పేరుకుచివర పటేల్ గెజిట్ కోసం మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరంహాఅధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆదేశాల మేరకు స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్య గలహాామున్నూరు కాపులకు పేరుకు చివరన ఒక గుర్తింపు ఉండాలని పటేల్ గెజిట్ మంజూరుతో మున్నూరుకాపుల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు లభించడంతో పాటు, రక్షణకు న్యాయమూర్తుల ముందూ, ప్రభుత్వ వ్యవస్థల ముందూ బలమైన ఆధారంగా నిలుస్తుంది. ఇది మాకు చారిత్రాత్మకమైన విజయంగా నిలుస్తుంది అని తెలిపారు. పటేల్ గెజిట్‌ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ బీసీ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. బీసీ చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా పటేల్ గెజిట్, అన్ని జిల్లాల్లో బాలబాలికల హాస్టల్‌హాఅనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్యచరణ రూపొందించి గేజిట్ జారీ చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇప్ప రాకేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కుల్ల రాజు, పగడాల వెంకటేష్,పటేల్ యూత్ ఫోర్స్ కో ఆర్డినేటర్ లు జిల్ల అక్షయ్, తూము భరత్, ఉప్పు సిద్ధార్ధ్,మద్దికుంట వరదేశ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**నాగర్ కర్నూల్, జూన్ 03ప్రజా జ్యోతి:** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని శ్రీఆలరేల్మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జేష్ఠ మాసం శుక్ల నవమి ఉత్తరా నక్షత్ర యుక్తంగా నేడు (04-06-2025 బుధవారం) సాయంత్రం 4 గంటలకు శ్రీ అలర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులై,అనంతరం తీర్థ ప్రసాదాలు,తలంబ్రాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నాము.

## రెండు లారీలు ఢీ.. ఒకరికి గాయాలు

**నర్సాపూర్(ప్రజాజ్యోతి):** నర్సాపూర్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై మంగళవారం రెండు లారీలు ఢీకొని రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో లారీ క్లీనర్ తీవ్రంగా గాయపడ్డాడు.




అదిలాబాద్, రెబెన్,కు చెందిన లారీ బొగ్గు లోడుతో దుండిగల్ వెళ్లాల్సి ఉండగా డ్రైవర్ ఆదమరిచి సంగారెడ్డి వైపు వెళ్లి రోడ్డుపై లారీని నిలిపాడు. దీంతో వెనకాలే పొట్టు లోటుతో వస్తున్న మరో లారీ వెనక నుండి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ క్లీనర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రున్ని నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శాంతియుతంగా, మత సామరస్యంతో బక్రీద్ పండుగను జరుపుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా పోలీస్ , పశుసంవర్ధక, రెవిన్యూ, రవాణా,మున్సిపల్ కమీషనర్స్ ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఇన్చార్జి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి కలెక్టర్ శాంతి కమిటీ సమావేశం జరిగింది.



బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి, ప్రార్థనా స్థలాల పరిశుభ్రత, గోవుల అక్రమ రవాణాను నివారించడం మరియు , బందోబస్తు నిర్వహణ ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభ వాలను దృష్టిలో ఉంచుకొని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టులను ఏర్పాటుచేయాలని పోలీసుశాఖకు సూచించారు. గోవులను రక్షించ డంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవాలన్నారు.

బక్రీద్ పండుగ ఏర్పాట్లకు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. మెదక్ పట్టణంలో మరియు జిల్లాలోని ఇతర ప్రాంతాలలోని కబేళాల వద్ద నీటి సమస్యలను నివారించడానికి తగిన ఏర్పాట్లు చేయాలి" శానిటేషన్ విషయంలో మున్సిపల్, పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రార్థనా స్థలాలను పరిశు భ్రంగా ఉంచాలని ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని

ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు.



జిల్లా ఇన్చార్జి ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నా మన్నారు సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే జిల్లాలో పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ టెమ్రీస్ కళాశాలకు చెందిన విద్యార్థిని 440/437 మొదటి సంవత్సరంలో సాధించిన విద్యార్థికి జిల్లా కలెక్టర్ చేత ప్రశంస పత్రం



**కల్హేర్. 3.జూన్. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించబడుతున్న మైనార్టీ కళాశాల యందు కష్టపడి చదివి కళాశాల యొక్క పేరు ప్రఖ్యాతులను నిలుపుదల కొరకు కృషి చేస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు. ప్రశంస పత్రంతో సన్మానించడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గారు కోరారు. 440 /437మార్కులకు సాధించిన విద్యార్థిని ఆమేనా ఫాతిమా. కల్హే ర్ మండలానికి చెందిన విద్యార్థి కావడం విశేషం. మండలానికి చెందిన వక్తలు మేధావులు జిజ్ఞాసలు విద్యార్థిని సాధించిన మార్కులను పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలపడం జరిగింది.

## ఘనంగా రిపోర్టర్ విజయ్ పుట్టినరోజు వేడుకలు





**ధారూర్ జూన్ 03( ప్రజా జ్యోతి):** మండల ప్రజా జ్యోతి దినపత్రిక విలేఖరి విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను యువ నాయకులు ప్రజల ఆశాజ్యోతి వడ్డే ఎల్లప్ప ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ కేకు కట్ చేసి శాలువాతో సన్మానించి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డే ఎల్లప్ప, మండల యువజన విభాగం ఉపాధ్యక్షులు తంగేడి పల్లి రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు రుమ్మ వెంకటేశం,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మప్ప,పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్,వాగ్గాని అంజిలప్ప,రిపోర్టర్ శేఖర్,అషు,ప్రవీణ్ కుమార్, రవీందర్, రాజు, నరేష్, బాలు, కుమార్, నరేష్,మిత్రులువివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్వ మండలంలోనే నాలుగు కోట్ల 50 లక్షలు పంపిణ

**ఒక్క నర్వ మండలం లోనే 457 మంది లబ్ధిదారులు.**

**రెండు నెలల్లోనే చెక్కులు అందజేస్తున్నాము.**

**మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.**





**నర్వ జూన్ 03 ప్రజా జ్యోతి :**రాష్ట్ర లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 16 నెలలలో ఒక్క నర్వ మండలం లోనే కళ్యాణ లక్ష్మి,శాది ముబారక్ పథకం ద్వారా 4 కోట్ల 50 లక్షల రూపాయలను 457 మంది లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగిందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.మంగళవారం నర్వ మండల కేందం లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,శాది ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతితులుగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ చెక్కులకోసమని లబ్ధిదారులు ఎవరైనా ఒక్క రూపాయి పార్టీ నాయకులకు కానీ, కార్యకర్తలకు కానీ ఇచ్చాము వాళ్ళు తీసుకొని పని చేశారు అని చెప్పండి అలాంటి వారిని ఇప్పుడే సమావేశం లోనుంచి బయటకు పంపిస్తాను అన్నారు.మన పార్టీ లో అలాంటి వాళ్లకు స్థానం లేదు,అట్లాంటి నాయకులు కానీ కార్యకర్తలు లు గాని మనకు అవసరం లేదన్నారు.మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని,ప్రజలకోసం పని చేసే ప్రభుత్వం అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి ఎవరి పనులను వారు చేసుకోవాళన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయినా తర్వాత పరిపాలన ఎలా ఉంది,అంతకుముందు పరిపాలన ఎలా ఉందని ప్రజలు,మహిళలు గమని ంఛాన్నారు .ఏదైనా ఇబ్బందులు ఉంటే కానీ,గ్రామాల్లో పనులు చేయక పోతే కానీ అధికారులను గాని మమ్మల్ని కానీ ప్రశ్నించి పనులు చేయించు కోవాలన్నారు .అవగాహన కలిగి ఉండాలంటే ముందుగా చదుకోవాలన్నారు.అందుకే మీయొక్క పిల్లలను పనులలో పెట్టుకోకుండా చదివించి ప్రయోజకులను చేయాలన్నారు.అప్పుడే వాళ్లకు మేలు చేసిన వాళ్ళము అవుతాము అని తెలిపారు.అనంతరం ప్రభుత్వం తరపున పంపిణీ చేసిన విత్తనాలను ఆయా గ్రామాల రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, తహీల్దార్ పి మల్లారెడ్డి,ఎంపీడీవో టి శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి,శరనప్ప,శ్రీనివాస్ రెడ్డి,వివేక వర్ధన్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,మహేష్,అంజి రెడ్డి,అయ్యాపు రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,అశోక్ గౌడ్,మూర్తి,నరసింహ ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు కళ్యాణ లక్ష్మి శాది ముబారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

**టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాములయ్య**

**మండల కేంద్రంలో బడిబాట ప్రచార జాత**




**యాచారం, జూన్ 03 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ బడులని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుగంధ, జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాములయ్య, జిల్లా కోశాధికారి జగన్నాథ్ శర్మ, మండల అధ్యక్షుడు అంజయ్య అన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో బడిబాట - 2025 ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రైవేటు బడుల్లో తడిసి మోపెడవుతున్న అధిక ఫీజులతో నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులు ఇబ్బందులు పడడంతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. నేడు విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడంతో బడుల్లో టీచర్ల సంఖ్య తగ్గుతుందని అన్నారు. యువత, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు ఇతరుల సహకారంతో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులంతా మన ఊరు పిల్లల్ని మన ఊరు ప్రభుత్వ బడుల్లోనే చేర్పించి ప్రయోజకులను చేయాలని అన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల మరింత నమోదుకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెరిక మల్లేష్, వీఓటిటి బాధ్యులు మండల వెంకటేశం, మండల అధ్యక్ష కార్యదర్శులు పిరాటి అంజయ్య ఏదుల ధనరాజు ఇతరులు పాల్గొన్నారు.

# రూ. 10.11 కోట్ల గంజాయి, డ్రగ్స్ దాహనం

**27 కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను కాల్చివేత**



**సంగారెడ్డి , జూన్ 3 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**సంగారెడ్డి జి ల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్లలో 27 కేసుల్లో పట్టుబ డిన గంజాయి, ఆల్ప్రోజోలం, డైజో ఫామ్ ,లాంటి మత్తు పదార్థాలను మంగళవారం కల్చివేశారు. మెదక్ డిప్యూటీ కమిషనర్ జె. హరి కిషన్ డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన అదేశాల మేరకు సంగారెడ్డి జి ల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్లలో పట్టుబ డిన మత్తు పదార్థాలను మెడికేర్ వెస్టేజ్ మేనేజ్‌మెంట్ ఇస్నాపూర్ ప్రాంతంలో కాల్చి వేశారు.

పటాన్ చెరువు స్టేషన్‌లో 10 కేసులు, సంగారెడ్డి స్టేషన్‌లో 7 కేసులు, నాయయణ ఖేడ్ లో 3, ఆదోల్‌లో నాలుగు కేసుల్లో పట్టుబ డిన డ్రగ్స్, గంజాయిని సంగారెడ్డి ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చందర్ అధ్వర్యంలో దాహనం చేశారు. 209.162 కేజీలగంజాయి, 7 గ్రాముల డైజోఫామ్ , 0.496 కేజీల ఆల్ప్రోజోలం 0.468 కేజీల పప్పి స్ట్రా, 3 ఎంఎంసీ 90.23 కేజీలను దాహనం చేశారు. దహనం చేసిన డ్రగ్స్ విలువ రూ. 10.11 కోట్లుగా ఉంటుందని ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చందార్ తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి .

**ఘటన స్తలం లో దర్యాప్తు చేస్తున్న బోయినపల్లి పోలీసులు**



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ . జూన్.3 (ప్రజా జ్యోతి ) .**సికింద్రాబాద్ బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ తోకట్ట లో అనుమానాస్పద స్థితిలో ఓ భావన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది . ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపిన వివరాల ప్రకారం .. మహారాష్ట్ర గోందియా జిల్లా , కకోడి దేవారి గ్రామానికి చెందిన బిహారి పారిఖ్ రౌత్ (46 ) తన భార్య పిల్లల తో కలిసి బతుకుదెరువుకోసం అని బోయినపల్లి కి వచ్చి అయ్యప్ప సొసైటీ తోకట్ట లో ఓ ఇంటి భావన నిర్మాణ కార్మికుడిగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు, ఈ క్రమం లో మంగళవారం తెల్లవారు జామున నిర్మాణం లో వున్నా ఆ భవనం రెండవ అంతస్థు పైన పని చేయడానికి ఎక్కాడు ఈ క్రమం లో నిర్మాణం లో వున్నా భవనం పైనుండి కాలుజారి క్రింద పడిపోయాడు ఈ ఘటన లో తలకు తీవ్రగాయాలు ఆయన కార్మికుడు అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న బోయినపల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు , %ఎఱ% సర్దార నాయక్ , %ంఱ% లు శివశంకర్ , గిరిధర్ లు ఆ ప్రాంతాన్ని క్లూస్ టీమ్ సహాయం తో అన్ని కోణాలలో దర్యాప్తు చేశారు , ఈ క్రమం మృతుడికి మద్యం సేవించే అలవాటు ఉందని భార్యా కుమారుడు పోలీసులకు తెలిపారు దీంతో ఆకోణం లో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు ఆ ప్రాంతం లో మద్యం సేవించిన బట్టీల లభ్యమైంది దానిని స్వాధీనం చేసుకుని క్లూస్ టీమ్ కు అందజేసి కేసునమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తము గాంధీ ఆసుపత్రికి తరలించారు అనంతరం కేసు ను అన్నికోణాలలో దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు .

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 03:** శివ్వంపేట మండల కేంద్రంలో మంగళవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్,బాసంపల్లి పోచగౌడ్,ముయ్యడ్డి సింహం,పంబాల సంతోష్,పెద్ద ఎత్తున మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దోపోత్సవం

## కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఊరేగింపు



**చేవెళ్ల జూన్ 03(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రాజగోపుర కలశ ప్రతిష్ట కార్యక్రమంలోని భాగంగా ఆరవ రోజు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ధోపోత్సవం కనుల పండుగగా వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం నిత్యం బలిహరణం ప్రత్యేక అర్చనలు పుష్పాభిషేకం అనంతరం రాత్రి 9 గంటల నుండి మంగళవారం తెల్లవారుజాము వరకు దోపోత్సవం నిర్వహించారు. ధోపోత్సవాన్ని దేవాలయ ప్రాంగణం నుంచి స్వామివారి మండపం వరకు ఊరేగింపుగా డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలివేలు మంగమ్మను సైతం మండపం వరకు తీసుకొచ్చారు. అనంతరం చెంచువారి ఆట పాటల మధ్య స్వామి ఆభరణాలు దోచుకున్నారు. దోపోత్సవాన్ని తిలకించేందుకు మండలం నాలుగు మూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నడదూర్ వెంకట రాఘవన్, రాజగోపాల్, ఆలయ అర్చకులు ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇచ్చింది రేవంత్ రెడ్డి గుంజుకుంటుండు?

## మా భూములలో గోవులు దిగుతే మాకు దిక్కు ఏంటి

## మాకు జీవన ఆధారం ఈ భూమి మా దిక్కు

## ప్రభుత్వం వస్తే పట్టాలు ఇస్తామని చెప్పి మా ప్రాణాలు తీసుకుంటున్నారు

## దయచేసి గోశాలను వేరే స్థలానికి తరలించండి అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గ్రామస్తులు కోరారు

## చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ

## మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్





**మొయినాబాద్: జూన్ 03( ప్రజా జ్యోతి )**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనే యెన్కెపల్లి వార్డులో గల సర్వే నెంబర్ 180లో ఉన్న 99.12 ఎకరాల ప్రభుత్వ భూమిలో రాష్ట్ర ప్రభుత్వం గోశాల కొరకు 50 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలని జిల్లా పరిపాలన అధికారికి ఆదేశాలు ఇవ్వడంతో మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు స్థానిక రెవెన్యూ అధికారులు అందరు యెన్కెపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిని పరిశిలంచారు. అధికారుల రాకతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉల్లిక్కిపడ్డారు. మా జీవణుపాధిగా ఉన్న భూములను లాక్కోవడం ఏమిటని గ్రామస్థులు అందరు భూమి వద్దకు చేరుకొని అధికారులకు వారి గోడు వెళ్ళబోసుకున్నారు. సర్వే నెంబర్ 180 లో ఉన్న దాదాపు 99.12 ఎకరాల భూమిని గ్రామంలోని దళితులు సాగు చేసుకుంటూ బతుకుతున్నారని, వారికి కూటి గడవాలి అంటే వారికి ఆ భూమి ఒక్కటే ఆధారం అని వారి కుటుంబాలు మొత్తం ఆ భూమిపైనే ఆధారపడి జీవిస్తున్నారని, ఇప్పుడు ఒక్కసారిగా వచ్చి వారి భూమిని మొత్తం స్వాధీనం చేసుకుంటే మా జీవనం ఎలా అని బాధితులు బోరున విలపిస్తున్నారు.

మా భూముల జోలికి వస్తే మా శవాలు చూస్తారు మా భూముల దగ్గరకు వస్తే కచ్చితంగా మా శవాలను చూస్తారు అని బాధితులు రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. మీకు గోశాలలు పెట్టడానికి మా దళితుల భూములే ఉన్నాయా అని ప్రశ్నించారు... అధికారంలో ఏ ప్రభుత్వం వచ్చిన మా దళితులకు మాత్రం న్యాయం జరగకపోగా ప్రతిసారి అన్యాయమే జరుగుతుందని మేమేం పాపం చేశామని నిలదీషారు. మనుషుల ప్రాణాల కన్నా గోవుల ప్రాణాలే ముఖ్యమా అని అన్నారు.ఒకవేళ మా భూములలో గోవులను పెడితే అవి మా శవాలపైనే పెట్టాలని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి ఈ గోశాలను వేరే స్థలానికి తరలించి వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దళితులకు పట్టాలు ఇస్తామని అంటే ఓట్లు వేసి గెలిపించం ఇప్పుడు పట్టాలు ఇవ్వకపోగా ఉన్న భూములను గుంజుకుంటున్నారని కన్నీరు మున్నీరు అవుతున్నా యెన్కెపల్లి మున్సిపాలిటీ గ్రామస్తులు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## మెదక్ ఆర్డిఓ రమాదేవి





**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 03 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు మంగళవారం హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును ఆర్డీవో రమాదేవి పరిశీలించారు

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని..ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు.సదస్సులో కలెక్టర్ భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని స్పష్టం చేశారు

# భూమి కబ్జాకు గురైందని మనస్థాపనతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

## తాసిల్దార్ కు పలుమార్లు

## విన్నవించిన పట్టించుకోలేదని బాధితుడి ఆవేదన



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 3:** తన భూమి కబ్జా కు గురైందని మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యకు యత్నించిన చేదు సంఘటన కొత్తపేటలో చోటు చేసుకుంది,శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కంచన్ పల్లి శేఖర్ తన మూడు ఎకరాల సీలింగ్ భూమి ని ఇతరులు కబ్జా చేశారని తాసిల్దార్ కు పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో మనస్థాపన గురైన శేఖర్ తన పొలం వద్ద పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు ప్రయత్నించాడు,పరిస్థితి విషమించడంతో కుటుంబీకులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,విషయం తెలుసుకున్న నర్సాపూర్ స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బాధితుని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు,అలాగే బాధితునికి వైద్య సహాయం కోసం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు,వారి వెంట రమాకాంత్ రెడ్డి,రాజేందర్ నాయక్,వావిలాల నర్సింలు,కొత్తపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సారా శేఖర్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు,

# పేదల సాగు భూములకు హక్కులు కల్పించాలి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

## రెవిన్యూ సదస్సుల్లో సమస్యలు పరిష్కరించాలి

## సమస్యల్ని పరిష్కరించకపోతే అధికారులని నిలదీస్తాం

## మండల కమిటీ శాఖ కార్యదర్శుల సమావేశం



**యాచారం, జూన్ 03 (ప్రజాజ్యోతి):** పేదలు సాగుచేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలనిసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం సిపిఎం మండల కమిటీ శాఖ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో యాదయ్య మాట్లాడారు. జూన్ 14, 15న తమ్మలోనిగూడ గేట్ వద్ద సత్యనారాయణ ఫంక్షన్ హాల్లో జరిగే మండల సిపిఎం పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణా తరగతుల సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. మండలంలో అనేక భూ సస్యలు పేరుకుపోయి ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వ ఆధికారులు చొరవ చూపాలన్నారు. ఏళ్ళ తరబడిగా పేదప్రజలు సాగుచేసుకుంటున్న గైరాన్, పోరంబోకు, అసైన్మెంట్ భూముల హక్కులు కల్పించాలని, భూదాన్, సీలింగ్, సాధా బైనామా సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. ఫార్మా నిషేధిత జాబితాలో వున్న భూములలో రైతుల పేర్లు ఆన్లైన్ లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ సదస్సులలో ప్రతి ఒక్కరి దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని లేదంటే సమాధానం చెప్పేవరకు తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఆధికారులను నిలదీస్తామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు ఫిరాటీ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనహృదయనేత హరీశ్ రావు జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్సీ యాదవ రెడ్డి**

**మాజీ ఎఫ్ డి సి. చైర్మన్ ప్రతాపరెడ్డి**

**మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్**







**తూప్రాన్, జూన్ 3 ( ప్రజా జ్యోతి)**
తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ వద్ద మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, బాబుల్ రెడ్డి హాజరైనారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఆయన సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని వేడుకలు జరుపుకున్నామని ఈ సందర్భంగా తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగులతో తీర్చిదించిన ఘనత మన మాజీ మంత్రి హరీష్ రావు కె దక్కుతుందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని నిర్దేశించిన సమయంలో అమలు పరచలేదన్నారు .ఈ కార్యక్రమంలో కోడలపల్లి మాజీ సర్పంచ్ బొంది వెంకటేష్ గౌడ్, సలాక రాజేశ్వర్ శర్మ, దుర్గారెడ్డి, సత్య లింగం, వెంకట్ గౌడ్, ఎర్రుపుల లక్ష్మణ్, పార్టీ ప్రధాన కార్యదర్శి, కమ్మరి శ్రీధర్, మామిండ్ల అనిల్, ప్రవీణ్ రెడ్డి, బాలరాజు, లంబ రాజు యాదవ్, నాగేందర్ రెడ్డి, మున్సిపల్ బి.ఆర్.ఎస్ ఉమ్మడి మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసారు.

## గ్రామ స్థాయిలో విత్తన ఉత్పత్తికి శ్రీకారం: ఏవో హరికృష్ణ



**సిర్గాపూర్ జూన్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ అది కారి (రైతు వేదికలో) మంగళవారం నాడు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా గ్రామస్థాయిలో నాణ్యమైన విత్తన ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో హరికృష్ణ మాట్లాడుతూ...ఈ కార్యక్రమం కింద ప్రతి రెవెన్యూ గ్రామం నుంచి ముగ్గురు రైతులను ఎంపిక చేసి, వారికి "కెఎన్ఎం"-1638 రకానికి చెందిన సన్నగింజ వరి విత్తనాల 10 కిలోల బస్తాలు, పెసర రకము "ఎంజిజి" -295 3కిలోలు, కంది విత్తనాలు "డబ్ల్యూ.ఆర్.జి.ఈ" - 97 రకములు ఉచితంగా (ప్రతీ బస్తాకు కేవలం రూ 50 నామ మాత్రపు ఖర్చుతో) అందజేశారు. మొత్తం 68 మంది రైతులకు 68 బస్తాలు పంపిణీ చేశారు. రైతులు ఈ విత్తనాలను స్వయంగా ఉత్పత్తి చేసుకుని, అదే గ్రామంలోని ఇతర రైతులకు సరఫరా చేయగలుగుతారని ఏవో హరికృష్ణ అన్నారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 3న సిర్గాపూర్ మండల రైతు వేదిక వద్ద అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త, డా.కె హరి, వ్యవసాయ విస్తరణ అధికారులు భాస్కర్, శివ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న కానిస్టేబుల్ కు సన్మానించిన యువకులు



**సిర్గాపూర్ జూన్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించి నాగల్గిద్ద పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కరుణాకర్ కు యువకులు ఘనంగా సన్మాని ంచి, అయన ప్రజల పట్ల ఉత్తమమైన సేవలధించి ప్రజల మనులను నోచుకుని ప్రజలతో కలసి మెలసి ఆప్యాయంగా పాల్కరించే వ్యక్తి బదిలీపై వెళ్తున్నందుకు యువకులు శాలువాతో వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విట్టలేశ్వార గ్యాస్ ఏజెన్సీ బాబు, రాజా గౌడ్, లొంక తండా తాజా మాజీ ఉపసర్పంచ్ రాజు, సాయి, రమేష్, యునుస్ తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర వ్యవసాయ పద్ధతితోనే అధిక దిగుబడులు




**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 03:** వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐ సి ఏ ఆర్ శాస్త్రవేత్తలు మెదక్ జిల్లా శివ్వంపేటలో పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వరి పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలైన కె ఎన్ ఎం 1638, ఆర్ ఎన్ ఆర్ 15048, జె జి ఎల్ 24423, కె ఎన్ ఎం 118, ఆర్ ఎన్ ఆర్ 28361 రకాలను సాగు చేసుకోవాలి వారు సూచించడం జరిగింది,వరి పంట నీ నష్టపరిచే కాండం తొలుచు పురుగు,అగ్గి తెగులు నివారణ యాజమాన్య పద్ధతులు వివరించడం జరిగింది.అలాగే రసాయన ఎరువులతో పాటు పచ్చిరొట్ట పంటలైన జిలుగు,జనుము,జీవన ఎరువులైనా పి.స్.బి వాడుతూ అధిక దిగుబడి పొందవచ్చని వివరించడం జరిగింది. ప్రకృతి,సేంద్రియ వ్యవసాయంలో జీవామృతం తయారీ విధానం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,రైతులకు ఎఫ్ పి ఓ స్థాపన వల్ల కలిగే లాభాల గురించి వివరించారు,వరిలో వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన కల్పించారు, రైతులు విత్తనాలు కొనే సమయలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు గురించి రైతులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త డాక్టర్ ఎన్, ప్రతాప్ రెడ్డి, ఎన్ బి పి జి.ఆర్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ అనిత కోడారూ,ఐ ఐ ఆర్ ఆర్ శాస్త్రవేత్త డాక్టర్.బసవరాజు,శివ్వంపేట మండల ఏవో లావణ్య,ఏఈఓ వినీత భవానీ,భువనేశ్వరి,వెన్నెల,మౌనిక, రైతులు పాల్గొన్నారు,

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కరుణాకర్ కు ఘనంగా సన్మానం



**సిర్గాపూర్ జూన్ 03:(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కరుణాకర్ నాగల్గిద్ద మండలానికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా సిర్గాపూర్ పోలీస్ బృందం ఘనంగా శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ కు కానిస్టేబుల్ కరుణాకర్ ఉత్తమమైన సేవలంధించి అందరిని ఆకుట్టుకున్నారని, బదిలీలు అనేవి సహజమాని, ఎక్కడ విధులు నిర్వర్తించిన అధికారుల, ప్రజల గుండెల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేనింగ్ ఎస్సై మహేష్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఇనోక్, స్టేషన్ రైటర్ గణపతి, సీతారామ్, లక్ష్మికాంత్, ఫారహాన్, ప్రశాంత్, విష్ణు, తయ్యుభ, రాధిక, పోలీస్ బృందం ఘనంగా శాలువాతో సన్మానించి వీడ్కోలు తెలిపారు.

## సిర్గాపూర్ 108 అంబులెన్సు ఆకస్మతిక తనిఖీ....



**సిర్గాపూర్ జూన్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని 108 అంబులెన్స్ ను జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షహీద్, ఈఎంఈ హుస్సేన్ మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసి అంబులెన్సులోని ఎమర్జెన్సీ మెడిసిన్లు, స్టాక్ ఎక్స్పైర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్ ను జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షహీద్ మాట్లాడుతూ. ..మండలంలోని ప్రతి ఒక్కరు 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఇందులో ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) గురప్ప, పైలట్ అశోక్ ఉన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావ్ జన్మదిన వేడుకలు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలను టేక్మాల్ మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్యన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల వీరప్ప మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే నాయకుడు హరీష్ రావు అని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ఫోన్ లో మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకునికి పేరు పేరున ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య, భాస్కర్, సుధాకర్, రవి, గోవిందాచారి, ఘటం గారి ఈశ్వరప్ప, కలాలి రాజు గౌడ్, సాయిబాబా, దుర్గయ్య, మాణిక్యం, రజాక్, మల్లేశం, యాదయ్య,బోట్ల సతీష్,కిషన్,వసీమ్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ గుండం సఫారీ వద్ద పెద్దపులి సంచారం



**నాగర్ కర్నూల్, జూన్ 03ప్రజా జ్యోతి** అమ్రాబాద్ మండలం గుండం సఫారీ ప్రాంతంలో మంగళవారం అటవీ శాఖ అధికారులకు పెద్దపులి కనిపించిందని,సైట్ విజిట్ అనంతరం తిరుగు ప్రయాణంలో పెద్దపులి కనిపించినట్లు అధికారులు తెలిపారు.సహజ స్వభావంలో స్వేచ్ఛగా తిరుగుతూ కనిపించిన పెద్దపులి దృశ్యం ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేసిందని,పర్యాటకులు ఫొటోలు,వీడియోలు తీసుకున్నారని అధికారులు తెలిపారు.

# బడిబాట పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం



**సంగారెడ్డి , జూన్ 3 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి అధ్యక్షతన బడిబాట పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో గౌరవ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు ఎక్కువ శాతం పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని తేదీ 06.06.25 నుండి 19.06.2025 వరకు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం కొనసాగించాలని అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆరవ తేదీన ఏర్పాటు చేసిన గ్రామ సభలను విజయవంతం చేయాలని అట్టి గ్రామ సభలలో గ్రామంలోని స్వయం సహాయక బృందాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, అంగన్వాడీ టీచర్లు సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ పాఠశాలలలో గ్రామంలోని అందరు విద్యార్థులను చేర్చేలా తీర్మానం చేసుకోవాలని సూచించారు.

బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన రోజువారి కార్యక్రమాలను అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి అందరు ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో కచ్చితంగా విద్యార్థులు ప్రవేశాలు పెంచేలా బడీడు పిల్లల తల్లిదండ్రులతో కలిసి వారికి అవగాహన కల్పించి 100% శాతం ప్రవేశాలు పూర్తి చేయాలి.

ఈ బడిబాట కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య, మండల మహిళా సమాఖ్య ,స్వయం సహాయక బృందాలు , అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొని పెద్ద ఎత్తున పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనము, స్కాలర్షిప్స్, సహాయ ఉపకరణాల గురించి తెలియజేసి తల్లిదండ్రులను పాఠశాల వైపు ఆకర్షితులను చేయాలి.

బడి బయట పిల్లలు ఎవరైనా గమనించినట్లయితే వెంటనే అట్టి పిల్లలను సమీప పాఠశాలలలో నమోదు చేయించాలి. ప్రతి గ్రామం బడి బయట పిల్లలు లేని గ్రామంగా చూసుకోవాలి. జిల్లాలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదును పెంచేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.





ఇట్టి జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో గౌరవ జిల్లా విద్యాధికారి శ్రీ ఎస్ వెంకటేశ్వర్లు, కమిషనర్ లేబర్ డిపార్ట్మెంట్, జిల్లా సంక్షేమ అధికారిని గారు, ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డి ఏ , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, జిల్లా వెనుకబడిన తరగతులు,

సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ , వైద్య ఆరోగ్యశాఖ జిల్లా స్థాయి అధికారులు, విద్యాశాఖ పై పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# 1,5 తరగతుల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

### షెడ్యూల్ కులాల అధికారి రామ్ లాల్

**నాగర్ కర్నూల్ - జూన్ 03ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ కులాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు 2025 - 26 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో 1,5 తరగతులలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.విద్యార్థులు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన వారై ఉండి,తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారు 2 లక్షలు,గ్రామీణ ప్రాంతాల వారు 1.50 లక్షలకు మించని వారు అర్హులని పేర్కొన్నారు. 1వ తరగతిలో ప్రవేశం పొందు విద్యార్థులు దరఖాస్తుతో పాటు 2 పాస్ ఫొటోలు, కులం, ఆదాయం,స్థానికం,జననం (01.06.2019 నుండి 31.05.2020) మధ్య జన్మించిన ధ్రువపత్రాలతో పాటు ఆధార్,రేషన్ కార్డు ప్రతులుపై గజిటెడ్ అధికారిచే సంతకం తప్పనిసరి అన్నారు. 5వ తరగతిలో ప్రవేశం పొందు విద్యార్థులు దరఖాస్తుతో పాటు కులం, ఆదాయం ,స్థానికం, నాలుగవ తరగతి పాసైన

బోనఫైడ్ సర్టిఫికెట్ (ఒరిజినల్),ఆధార్,రేషన్ కార్డుల ప్రతులపై గజిటెడ్ అధికారిచే సంతకం చేయించి జూన్ 16, 2025 సాయంత్రం ఐదు గంటల లోగా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నాం**

**ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.**

**ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**







మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 3:ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం తిరుమలగిరి. మునిమోక్షం గ్రామాల్లో మంగళవారం నాడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎవరికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని వారి హాయాంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఒక్కోక్కటి హామీ అమలు నెరవేరుస్తున్నామని. ప్రతి సంవత్సరం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్.500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని ఒక్కోటిగా అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ. నాయకులు ఎన్ పి వెంకటేష్ మారేపల్లి సురేందర్ రెడ్డి.బుద్దారం సుధాకర్ రెడ్డి. హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్. చెన్నయ్య.నవనీత.షబ్బీర్. హుస్సేన్ .యాదిరెడ్డి. రఘు దాసరి. శారద. రఘుపతి రెడ్డి. లింగం నాయక్. కేశవులు. తహశీల్దార్ కిష్ట్యానాయక్ ఎంపిడిఓ యశోద. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోహత్య జరగకుండా కాపాడండి

**దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి ఆద్వర్యంలో**

**జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం అందజేత**



అందోలు, జూన్03 (ప్రజా జ్యోతి): హిందువులు ఆరాధ్య దైవంగా భావించే గోమాతను అక్రమ రవాణా జరగకుండా చూస్తూ గోహత్య జరగకుండా కాపాడాలనిలని దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి ఆద్వర్యంలో జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్సైలకు వినతి పత్రం అందజేసారు. అనంతరం మండల ఎంఆర్ఓ ను కలిసి వినతి పత్రం అందజేసిన సందర్భంగా బజరంగ్దళ్ నాయకులు మాట్లాడుతూ హిందువులు దైవంగా భావించే గోవులను హత్య జరగకుండా కాపాడాలని కోరారు. గోహత్య పశు సంరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని అన్నారు. హిందూ ముస్లింల మధ్య సోదర భావం కొనసాగాలంటే ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వ్యవహరించాలని గోహత్యకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ సంయోజక్ ఆంజనేయులు, అందోల్ మండల్ సహ సంయోజక్ హనుమాన్ దాస్, అందోల్ మండల ప్రఖండ ప్రముఖ్ రాకేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన

**బోనాల లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి**





మెదక్ / పాపన్నపేట ప్రజాజ్యోతి : జూన్ 03 : మెదక్ జిల్లా పాపన్నపేట్ మండల పరిధిలోని కొడుపాక గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా బోనాల కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని పెద్దమ్మతల్లి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించరు .ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. తెలంగాణలోని సంస్కృతి సాంప్రదాయాలకు గొప్ప ప్రాధాన్యత ఉందని అన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, గ్రామ నాయకులు దత్తు, శంకర్ గుప్తా,కాశినాథ్ రావు, చారీ,మాజీ సర్పంచ్ బద్రి మల్లేశం,నాయకులు దుర్గయ్య,కిష్టయ్య, నర్సింహా గౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లై 14 రోజులు గడవక ముందే యువకుడు మృతి

**ప్రేమించి పెద్దలు నొప్పించి పెద్ద చేసుకున్న యువకుడు**

**అంసాని పల్లిలో విషాద ఛాయలు**

**దిగ్భ్రాంతికి గురైన మృతుని స్నేహితులు**



కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 03 : పెళ్లై 14 రోజులు గడవక ముందే యువకుడు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మంగళవారం కొల్చారం మండలం అంసానిపల్లిలో జరిగింది. గ్రామస్తులు, మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అంసాన్పల్లి గ్రామానికి చెందిన అక్క మొల్ల పెద్ద వెంకట్ లక్ష్మీ దంపతుల కుమారుడు అక్క మొల్ల సాయికిరణ్ 19 (అలియాస్ చింటు)కు గత నెల 21 న అంసానీ పల్లి గ్రామానికి చెందిన గోల్ఫల శేఖర్ రుక్కమ్మ ల కూతురు అనూష తో వివాహం జరిగింది..పెళ్లి అయిన 14 రోజులకు గుండె పోటు తో సాయికిరణ్ మంగళవారం మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు పెయింటర్ జీవనం కొనసాగిస్తున్నాడు. గత రాత్రి గ్రామంలో వివాహనికి బ్యాండ్ కొట్టడానికి వెళ్ళి ఉదయం వచ్చాడు .అనంతరం స్నానం కోసం వెళ్లి బాత్రూం లోనే పడిపోయాడు .కుటుంబ సభ్యులు బాత్రూంలో నుండి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చూడగా అప్పటికే నవ వరుడు మృతి చెందాడు. పెళ్లయిన 14 రోజులకే యువకుడు రోజులకే మృతి చెందడంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు.దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ప్రతిభ పురస్కారం అందుకున్న పల్లె శ్రీజ



అందోలు, జూన్03, (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 2024-25 సంవత్సరానికి గాను ప్రతిభ అవార్డుల పురస్కారానికి మెదక్ జిల్లా చిట్కుల గ్రామానికి చెందిన పల్లె వెంకట రాములు, శ్యామల ల కుమార్తె పల్లె శ్రీజ ఎంపిక అయింది.పల్లె శ్రీజ ప్రతిభకు ప్రతిభ అవార్డు వరించింది. పదవ తరగతి పరీక్షల రిజల్ట్ రాగానే మెదక్ ఎంపీ రఘునందన్ రావు మరియు మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న పతిభ అవార్డుల పురస్కారానికి ఎన్నికై హైదరాబాద్ లో అవార్డు అందుకున్నది. అవార్డు అందుకున్న శుభ సందర్భంగా పల్లె శ్రీజ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరు కష్టపడి చదివితే మంచి ఫలితాలు అందుకోవచ్చని అన్నది. తల్లి తండ్రులకు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, పుట్టిన ఊరుకు మంచిపేరు తీసుకు రావడం చాలా ఆనందముగా ఉన్నదని తాను ప్రతిభ కనబరుచుటలో చదువు చెప్పిన గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**డిప్యూటీ తహాశీల్దార్ అలవేలు మంగమ్మ**



**ప్రజాజ్యోతి జూన్ 03.(గద్వాల డివిజన్)**ధరూర్ మండల పరిధిలో ని నీలహళ్లి గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మంగమ్మ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన రెవెన్యూ చట్టం “భూభారతి” అమల్లో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ధరణికిబదులుగాభూభారతిఅందుబాటులోకి వచ్చిందని ఈ సదస్సులో రైతులకుభూసమస్యల గురించిఅవగాహనకల్పించమన్నారు.భూసమస్యలపై రైతుల నుంచి పలు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూఅధికారులు, రైతు సంఘాలనాయకులు,రైతులు,యువతతదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

**డీఈఓ, డి ఐ ఈ ఓ అధికారులకు వినతి పత్రం అందజేసిన టీయుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు**





**వనపర్తి ప్రతినిధి, జూన్ 03 (ప్రజా జ్యోతి):** వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్య సంస్థలలో ఉచిత విద్యను అందించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ, డిఐఈఓ లను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రావు, సీనియర్ పాత్రికేయులు ఊషన్నలు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రతి సంవత్సరం అందించే ఉచిత విద్యను ఈ సంవత్సరం కూడా ఉచితంగా అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని కలిసి జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్యతోపాటు రాయితీతో కూడిన విద్యను అందించే విధంగా కృషి చేయాలని యూనియన్ తరపున కోరారు. అనంతరం ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి వినోద్ కుమార్ ను కలిసి ప్రైవేట్ జూనియర్ కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇచ్చే విధంగా కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ బి రాజు, వార్త స్టాఫ్ రిపోర్టర్ విజయ్, ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ టి అరుణ్ రాజ్, ఎన్టీవీ అంజి, 99 టివి నరసింహ రాజ్, బిగ్ టీవీ అరుణ్, మనం డివిజన్ రిపోర్టర్ దాచ హరీష్, ఉర్దూ రిపోర్టర్ కమల్, 6టివి ముక్తర్, ఎన్ ఎం టివి జియా, మన తెలంగాణ రిపోర్టర్, సురేష్, ఫోటో గ్రాఫర్ మహేష్ సింగ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమిద్దాం

**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్**



**హుస్నాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి):** దేశ ప్రధాని నరేంద్రమోదీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాధకరమని, దేశాన్ని 100 సంవత్సరాలు వెనక్కి తీసుకొనేలా ఆర్ఎస్ఎస్ విధానాలతో పాలించడానికి ఎన్డీఏ ప్రభుత్వం నీచ కుటిల రాజకీయాలకు తెరలేపారని ఈ విధానాలను దేశ యువత, పౌరులు తిప్పికొట్టాలని వారు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. దేశ పౌరులకు అందించాల్సిన సంక్షేమ ఫలాలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మోడీ అంటే కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేసి ఊడిగం చేసే ప్రధాని అని, ప్రధాని బాధ్యతను సైతం దుర్వినియోగం చేసే చరిత్ర హీనుడని వారు ధ్వజమెత్తారు. దేశంలో కార్పోరేట్ సంస్థలు దేశ అభివృద్ధి కన్నా వారి స్వలాభ ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారే తప్ప, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదన్నారు. అదేవిదంగా రాష్ట్రం లో యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందని రాష్ట్రంలోని 16.25 లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత కొన్ని నిబంధనలు పెడుతూ వారి శ్రేయస్సు కోసమే తీసుకున్న ఈ పథకానికి ఆంక్షలు లేవి పెట్టొద్దు ఇప్పటికే గత ప్రభుత్వంలో పదేళ్ల కాలం గడిచిపోయిందని తెలిపారు.యువత శక్తిని బలోపేతం చేసే దిశాగా తెలంగాణా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరుతూ నిబంధనలతో ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న లక్షల మంది యువతఈ పథకానికి దూరమయ్యేలా చెయ్యొద్దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వాటి ఆధారంగా వచ్చిన అప్లికేషన్లను నిర్నిత కాలంలో పరీక్షించి వారికీ బ్రతుకు దెరువు చూపాలన్నారు. ఉపాధి లేకపోవడం వల్లనే యువత ప్రైవేట్ లోన్స్, బెట్టింగ్ ఇతర యాప్స్ ల రూపంలో అప్పులు తీసుకుంటున్నారని ఇలాంటి వారికి కుటుంబ భారం తగ్గుతుందన్నారు. అందరికి ఉపాధి కల్పనకు ఈ స్కీమ్ ద్వారా డబ్బులు ఇవ్వాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగులపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే లబ్దిదారులకు ఈ పథకాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సైక్లింగ్ అనేది ఆరోగ్యకరమైన రవాణా మార్గం

**: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్ జూన్ 3(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ప్రపంచ బైసైకిల్ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయం ఆవరణలో సైక్లింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ సైకిల్ దినోత్సవం అనేది ఏ లక్షణంతో సంబంధం లేకుండా అందరూ ప్రజలు ఆనందించాల్సిన ప్రత్యేక రోజు. మానవ పురోగతి మరియు పురోగతికి చిహ్నంగా సైకిల్ “సహనం, పరస్పర అవగాహన మరియు గౌరవాన్ని ప్రోత్సహిస్తుంది మరియు సామాజిక సమ్మిళితత్వాన్ని మరియు శాంతి సంస్కృతిని సులభతరం చేస్తుందన్నారు. స్థిరమైన రవాణాకు చిహ్నాం మరియు స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తిని ప్రోత్సహించడానికి సానుకూల సందేశాన్ని అందిస్తుంది మరియు వాతావరణ పై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కోలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మరియు హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ మెంబర్స్ భీమ్ సింగ్, గడిలా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమర్నాథ్ శివయ్య సన్నిధిలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫ్లెక్సీ ప్రదర్శించిన యువకుడు

**తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో శివయ్య మొక్కు తీర్చుకున్న శశివర్ధన్ రెడ్డి**




**వనపర్తి ప్రతినిధి, జూన్ 03 (ప్రజా జ్యోతి):** ఎముకలు గడ్డకట్టకు పోయే చలిలో అమర్నాథ్ లోని ఒక గుహలో సహజంగా ఏర్పడే మంచు శివలింగాన్ని వనపర్తి నియోజకవర్గం జిల్లా ఖిల్లా ఘనపురం మండలం మహ్మదుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన శశివర్ధన్ రెడ్డి అనే యువకుడు దర్శించుకున్నాడు. తమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ తరఫున బి ఫామ్ సంపాదించి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే అమర్నాథ్ చేరుకొని శివయ్యను దర్శించుకుంటానని మొక్కుకున్న ఆ యువకుడి మొక్కు నెరవేరడంతో నేడు శివయ్యను దర్శించుకుని మొక్కు తీర్చుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివయ్యని దర్శించుకున్న ఆ యువకుడు తమ నాయకుడి ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ తమ నాయకుడికి ఎల్లవేళలా శుభం చేకూరాలని పరమశివుని వేడుకున్నట్లు తెలిపారు.